అయిదు దశాబ్దాల కల మొత్తానికి ఫలించింది. ఈశాన్యంలో శాంతి గతవారం కొత్త చిగురుతొడిగింది. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ మధ్య రావణకాష్ఠంలా రగులుతున్న సరిహద్దు సమస్య పరిష్కారం కనుగొనడంతో ఉభయ రాష్ట్రాల పాలనా యంత్రాంగాలేకాక ప్రజలు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, అరుణాచల్ సిఎం పెమాఖండు వివాద పరిష్కార ఒప్పందంపై సంతకాలు చేయడంతో అటు కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి తొలగినట్లయింది. నిజానికి ఈ వివాదం గత 50యేళ్లుగా సృష్టిస్తున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అవిభక్త అసోంలో ఉన్నప్పుడు ప్రజలకు గల సౌకర్యాలలో మార్పురావడంతో దాదాపు 123 గ్రామాల ప్రజలకు కొత్త సమస్యలు తలెత్తాయి. అరుణాచల్ ఏర్పడిన తరువాత నుంచి తమ సమస్యలు పరిష్కరించవలసిందిగా వారు కేంద్రాన్ని కోరుతూనేఉన్నారు. అయితే వారికల ఫలించే సమయం ఇప్పటికి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల నడుమ 804 కి.మీ సరిహద్దు ఉంది. అరుణాచల్ ఏర్పడిన తర్వాత కొంత కాలం సజావుగానే సాగినా,క్రమంగా వివాదం ముదిరి ఆ రెండు రాష్ట్రాలతోపాటు, కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి మొదలయింది. ఉమ్మడి రాష్ట్రంలో కలిసి మెలసి ఉన్నవారిమధ్య వైషమ్యాలు మొదలయ్యాయి. భూముల ఆక్రమణ ప్రధాన సమస్యగా మారింది. ఇక్కడి వారు అక్కడి భూములను, అక్కడి వారు ఇక్కడి భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి.ఇది వివాదంగా పరిణమించడమేగాక, కొన్ని సందర్భాలలో హింసకు కూడా దారితీసింది. 1989 నుంచి ఈ సరిహద్దు వివాదం సుప్రీంకోర్టులో కూడా నలుగుతోంది. బ్రిటిష్ హయాంలో కొండ ప్రాంతాలు మైదాన ప్రాంతాల మధ్య సరిహద్దుల నిర్ణయానికి పాటించిన విధానాలే తరువాత కూడా కొనసాగడంతో, కొత్త రాష్ట్రాలేర్పడినప్పుడు అవే సమస్యగా మారాయి. స్వాతంత్ర్యం రావడానికి ముందు ఏర్పడిన ఈశాన్య ప్రాంత సరిహద్దు సంస్థ అసోం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొనసాగింది. 1972లో అసోంను విభజించి అరుణాచల్ ఏర్పాటు చేసిన తర్వాత అది 1987వరకు కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంది. ఎన్నో ఆందోళనలు జరిగిన తర్వాత గానీ అరుణాచల్‌కు రాష్ట్రప్రతిపత్తి ఏర్పడలేదు.దాదాపు 3000 చ.కిమీ భూమి అరుణాచల్ ప్రాంతం నుంచి అసోంకు బదలీ చేశారనీ,సరిహద్దు వివాదం ముదరడానికి అదికూడా ఒక కారణమైందనీ అంటారు. తమ నుంచి బదలీ చేసిన ఆ ప్రాంతానికి తాము అనుమతించలేదనీ, చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతం చేశారనీ అరుణాచల్ అనేక సార్లు పేర్కొంది. అరుణాచల్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఏర్పడిన తర్వాత ఈ సమస్య పరిష్కారం కోసం ఒక త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేశారు. ఈకమిటీ పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినా, ఎక్కడి వివాదం అక్కడే కొనసాగింది గాని ఎటువంటి పరిష్కారం లభించలేదు. అరుణాచల్‌ప్రదేశ్ 'ఆక్రమణలు' జరుపుతోందంటూ 1989లో అసోం సుప్రీంకోర్టు గడపతొక్కింది. అది మొదలు వివాదం మరింత జటిలమై పలుసందర్భాలలో హింసాకాండకు కూడా దారితీసింది.కోర్టులో కూడా వివాదానికి పరిష్కారం లభించే సూచనలు కనిపించకపోవడంతో, కోర్టువెలుపల పరిష్కారానికి చర్చలు జరపవలసిందిగా నరేంద్రమోడీ ప్రభుత్వం సూచించింది. దాని వెనుక సూత్రధారి అమిత్‌షాయే అంటారు. షా చొరవతోనే ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు గత రెండేళ్లుగా మూడు పర్యాయాలు చర్చలు జరిపారు.గత సంవత్సరం జూలైలో ఉభయ రాష్ట్రాలు ఒక తాత్కాలిక ఒప్పందంపై సంతకాలుచేశాయి.దాని ప్రకారం అంతా సవ్యంగా జరిగితే తుది ఒప్పందం చేసుకోవాలనికూడా నిర్ణయించాయి. దాని ప్రకారం వివాదాస్పద గ్రామాల సంఖ్యను 123నుంచి 86కు తగ్గించుకోవాలి. కేబినెట్ మినిస్టర్ల నాయకత్వంలో 12కమిటీలను ఏర్పాటుచేసుకొని వివాద పరిష్కారానికి దారులువెతకాలి. ఆ ప్రకారమే కమిటీలు ఏర్పాటయ్యాయి.రెండు రాష్ట్రాల చారిత్రక దృక్పథం,జాతి సారూప్యతలను దృష్టిలో ఉంచుకొని అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలను అసోంలోకి బదలీ చేయడంవల్ల ఏర్పడే కొత్త సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ కొన్ని సూచనలుచేసింది. అసోంనుంచి కూడా కొన్నిభూభాగాలను అరుణాచల్‌కు బదలీ చేయాలని కమిటీ చేసిన సిఫారసు విషయంలో కొంత కాలంనుంచి స్తబ్ధత ఏర్పడినా, అమిత్‌షా చొరవతో అదికూడా ఇప్పుడు పరిష్కారమైనట్లే కనిపిస్తోంది.123 గ్రామాలలో 71 గ్రామాలు పూర్తిగా పరిష్కారమైనా, దాదాపు 50గ్రామాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది.10 గ్రామాలు అసోంలోనే కొనసాగాలనీ, 60 గ్రామాలను అరుణాచల్‌లో చేర్చవచ్చనీ చివరికి ఒక అంగీకారానికి వచ్చారు.మిగిలిన51గ్రామాలలో 49గ్రామాల సరిహద్దులను ప్రాంతీయ కమిటీలు రెండు,మూడు నెలలోగా పరిష్కరించాలనీ, ఒమూడు గ్రామాలను మాత్రం ఆరునెలల్లో పరిష్కరించాలనీ తాజాగా కుదిరిన ఒప్పందంలో పేర్కొన్నారు. గతవారం కుదిరిన ఒప్పందమే ఆఖరిదని కూడా చెప్పవచ్చు. అసోంకు అరుణాచల్‌తో ఉన్నట్లుగానే మిజోరం, నాగాలాండ్‌తోకూడా సరిహద్దు సమస్యలు ఉన్నాయి. అవికూడా ఇదేవిధంగా పరిష్కామైతే ఈశాన్యంమొత్తం శాంతివనంగా మారుతుంది.మిజోరం రాష్ట్రంగా ఏర్పడడానికి ముందు అసోంలో ఒకజిల్లాగా ఉండేది.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడక్కడా అరుణాచల్ తరహాలోనే సరిహద్దు సమస్యలు మొదలయ్యాయి. అసోం సిఎం శర్మకూడా అరుణాచల్‌తో పరిష్కారమైనట్లుగా మిజోతోకూడా పరిష్కారం కావాలనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.దానితోపాటు నాగా సమస్య కూడా పరిష్కారం కాగలదనే ఆశిద్దాం. మేఘాలయతో కూడా కొన్ని సరిహద్దు సమస్యలున్నాయి. వాటిని కూడా ఇదే తరహాలో పరిష్కరించుకోవలసి ఉంది. ●


హిమంత బిశ్వశర్మ

# అధ్యక్ష ఎన్నికలకు 'ట్రంప్' తీరే వేరు..!

వ్యాఖ్య
అమెరికా

**గన్ని మోహన్**

ఆయన ఏ వ్యాఖ్యలుచేసినా సంచలనమే. ఆయన చేసే చేష్టలు, పలికే వ్యాఖ్యలు..సొంతపార్టీని సైతం ఇరుకున పెడుతుంటాయి. నిత్యం వివాదాలబాటన నడుస్తూ తరచూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలను ఎదుర్కొనే ఆ రాజకీయ వేత్త ఎవరోకాదు. అగ్రరాజ్యం అమెరికాకు గత అధ్యక్షుడుగా పనిచేసినవారే. ఇపుడు తనంతతాను 2024 అధ్యక్షఎన్నికలకు అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారాన్నికూడా షురూచేసేసారు. అంతేకాకుండా ప్రత్యర్థి ప్రచారం ప్రారంభించిన ఘట్టంపై అప్పుడే జోకులు పేల్చడం కూడా ప్రారంభించారు. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అమెరికాకు అధ్యక్షుడుగా పనిచేసిన సంగతి తెలిసిందే.పనిచేసిన తొలినాళ్లనుంచే ఆయన వివాదాలతో సవారీచేసారు. అఫ్ఘాన్‌నుంచి సేనల తరలింపునుంచి ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, ఆఫ్ఘన్‌లో తాలిబన్లపట్ల అనుసరించిన వైఖరి, ఐసిస్ ఉగ్రవాదంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాల్లోనే నడిచాయి.ఇపుడు తాజాగా అధ్యక్ష బరిలోకి దిగిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రత్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచార భేరిని వెక్కిరిస్తుండటం విశేషం.వాస్తవానికి జోబైడెన్‌కు తాను మాట్లాడాల్సింది మరిచిపోయి మరికొన్ని అంశాలనుప్రస్తావిస్తూ చేసిన ప్రసంగ సందర్భాలు కొన్ని ఉన్నాయి. మసకబారిన బైడెన్ కంటిచూపును కూడా ట్రంప్ వెక్కిరింతకు సాధనంగా వాడుకున్నారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఈ రిపబ్లికన్ నాయకుడు బైడెన్ మాట్లాడుతున్నట్లే అచ్చుగుద్దినట్లు మాట్లాడుతూ హేళనచేయడం, ఆపై తనప్రసంగం మధ్యలో బైడెన్ మాట్లాడాల్సింది మరిచిపోయినట్లు నటించి తర్వాత స్టేజి దిగేందుకు ఎటువెళ్లాలో తెలియక తికమకపడుతున్నట్లు కనిపించి తన మద్దతుదారులకు కనువిందుచేసారు. చివరకు ఎడమవైపు చేయి చూపిస్తూ అటువైపు మెల్లగా అడుగులో అడుగువేస్తూ ట్రంప్ నడవడం బైడెన్‌ను గుర్తుకు తెచ్చింది. ప్రచారసభల్లో ఇపుడు తొలి పర్వంగా ట్రంప్ బైడెన్‌ను హేళన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ సందర్భం గుర్తుకు తెస్తోంది. వారం రోజుల క్రితమే బైడెన్ అధ్యక్షపదవికి తనను బలపరచాలంటూ ప్రతిపాదనలు తెచ్చారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఇద్దరూ పాల్గొన్న ఈవిడియో అమెరికా మొత్తం ప్రసారమైన సంగతి తెలిసిందే. 80ఏళ్లకుపైబడిన బైడెన్ రెండోసారి ఎన్నికకు ప్రచారాన్ని షురూచేసారు. ఒక ప్రీప్యాకేజి విడియో విడుదలచసారని, ప్రత్యక్షంగా పాల్గొనే సత్తాబైడెన్‌కు ఉండదని, ఆయనకు మతిమరుపు ఎక్కువైందని ట్రంప్ తనప్రసంగంలో హైలైట్ చేస్తూ చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాదిజరిగే అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లపరంగా ట్రంప్ అధ్యక్షరేసులో ముందున్నారు. ఆయనతోపాటు మరో అభ్యర్థిరాన్‌డే శాంటిస్ రెండోస్థానంలో ఉన్నారు. అధ్యక్ష రేసులో ఉన్న ట్రంప్ ఇప్పటికే పలు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. మాజీ పోర్న్‌స్టార్ వివాదం నుంచి బయటపడగలిగానని భావిస్తున్న ట్రంప్ తాజాగా ఒక డిపార్టుమెంటల్‌స్టోర్ లోతనపై అత్యాచారంచేసాడని ఒక మోడల్ ఆరోపించింది. అంతేకాకుండా నూయార్క్ కోర్టుల్లో తన వాణిజ్యలావాదేవీలకు సంబంధించి తప్పుడు లెక్కలుచూపించి పలు పన్నురాయితీలు అంచనాలకు మించి పొందారన్న వివాదాలు కూడా ఆయన్ను వెంటాడుతున్నాయి. అలాగే అమెరికా క్యాపిటల్‌భవనంపై దాడి కేసులో విచారణ,నల్లజాతీయునిపైదాడి ఆపై మృతి కేసులో వెల్లువెత్తిన నిరసనలు, మెక్సికో సరిహద్దు వివాదాలు ఇలా ట్రంప్ హయాంలో వివాదాస్పదంగా మారాయి.మాజీ పోర్న్‌స్టార్‌తో కలయిక బైటకు రాకుండా ఆమెకు సొమ్ములిచ్చారన్న అభియోగాలు కూడా ఆయనకు కొంత ప్రతికూలం అయ్యాయి. చివరకు న్యాయస్థానానికి హాజరై న్యాయమూర్తిముందు లొంగిపోవాల్సిన పరిస్థితులను కూడా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఎదుర్కొన్నారు. అమెరికా చరిత్రలో సాక్షాత్తూ ఒక మాజీ అధ్యక్షుడు కోర్టులో లొంగిపోయిన చరిత్ర ఒక్క ట్రంప్‌కే దక్కిందన్న విమర్శలు కూడా ఆయన ఎదుర్కొన్నారు.ఎన్ని వివాదాలు వెంటాడినా రిపబ్లికన్ అభ్యర్థిగా తనకే ఛాన్స్ ఎక్కువ అని చెపుతూ ట్రంప్ తన ప్రచారం షురూచేసేసారు.అక్రమవలసలు,మూడో ప్రపంచయుద్ధాన్ని నిరోధించే ఏకైకఅభ్యర్థిని తానేనని, బైడెన్ హయాంలో ప్రపంచానికి అమెరికాను డంపింగ్ యార్డ్‌గా మార్చివేసారని ఆరోపణలుచేస్తూ వచ్చారు. బైడెన్‌పాలనపై ధనుమాడిన ట్రంప్ అమెరికాను తెలివితక్కువ నేతలు పాలిస్తున్నారని ఎద్దేవాచేస్తున్నారు. మరోవైపు బైడెన్ ఇటీవలి తనప్రసంగాల్లో సందర్భాలు మరిచిపోవడం,వయోభారం వంటివి ఆయనకు రెండోసారి ఛాన్స్ తెచ్చిపెట్టడం కొంత కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. 38 శాతం మంది డెమొక్రాట్లు బైడెన్‌కు మద్దతుగా చెపుతుంటే 57శాతంమంది మరో శక్తివంతమైనఅభ్యర్థిని నిర్ణయించాలని చెపుతున్నారు. మొదటి హయంపై నిర్వహించిన సర్వేలో ట్రంప్‌కు 70శాతం రిపబ్లికన్ పార్టీమద్దతు లభిస్తే డెమొక్రాట్లపరంగా జో బైడెన్‌కు 50శాతం మద్దతు లభించినట్లు తెలుస్తోంది. అయినాకూడా బైడెన్ వ్యవహారశైలిపై ఇపుడు ప్రపంచ దేశాల్లో ఎంతమాత్రం వ్యతిరేకతలేదు. అగ్రరాజ్యాల పరంగా ఇప్పటికీ డెమొక్రాట్ల పాలన తీరును ఎక్కడా వేలెత్తిచూపించేంతగా లేకపోవడంతోబైడెన్‌కు మరోసారి అధ్యక్ష అభ్యర్థిగా ఛాన్స్‌లభించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఏది ఎలా ఉన్నా ట్రంప్ తనచేష్టలు, వ్యాఖ్యలతో ప్రజల్లోకి వెళ్లి తన ఓటుబ్యాంకును పెంచుకోవాలని భావిస్తున్న ధోరణి తిరిగితిరిగి ఆయనకే చేటు తెచ్చేదిగాపరిణమిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రిపబ్లికన్ అభ్యర్థిగా తానుసాధించిన విజయాలను చెప్పుకోవడంమాని ప్రత్యర్థిని హేళనచేస్తూ మాట్లాడినంతమాత్రాన అధ్యక్ష ఎన్నికల్లో తనకే ఓట్లు పడతాయని భావించడం భ్రమమాత్రమేనని సొంతపార్టీ నేతలే వ్యాఖ్యలుచేయడం ట్రంప్‌కు ప్రతికూల అంశంగానే భావించాలి. ●


డొనాల్డ్ ట్రంప్

# తెలుగు కవితను భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ


డా.దేవులపల్లి పద్మజ

సాహితీ సంద్రంలో శ్రీశ్రీ, గాలి యొసగెడు క్రొత్త రెక్కలు ధరించి, అతినిరాఘాతముగా విహాయసపదాల నెరుక వడరాని యెచటకో ఎగసిపోదు అనే ప్రకృతి వర్ణన భావ కవితా విహాయసమే. గాలి క్రొత్త రెక్కలు ధరించుట అనే నూతన పదప్రయోగంతో అభ్యుదయ కవిగా నూతన ఒరవడి సృష్టించిన శ్రీశ్రీ ఆధునిక యుగకర్తగా శ్రీశ్రీ సాహిత్యంలో జనజీవన పదప్రయోగాల్లో ఇబ్బడిముబ్బడిగా ఉపయోగించి యువతకు కర్తవ్యబోధ చేసిన గేయ రచయిత. సాహిత్యం ప్రజల కోసమే అనే లక్ష్యం విద్యాగంధం లేని, కార్మిక, కర్షక,కూలి ప్రజల కోసం హరికథ, బుర్రకథ, వీధికథలు, భాగవతములు, గొల్లసుద్దులు, జంగమకథలు, జముకుల కథలు మొదలైన ప్రక్రియల ద్వారా సాహిత్యంలో ప్రజాజీవితానికి ప్రజలను ఉత్తేజపరిచారు. దీని ద్వారా సాహిత్యంతో ప్రజాజీవితానికి గల అనినాభావ సంబంధాన్ని తెలియచేశారు. శ్రీశ్రీలో ప్రపంచాన్ని అవగాహన చేసుకున్న మార్క్సిస్టు భావాలు ఎక్కువ.రచనతో విప్లవాత్మక ధోరణి ప్రవేశపెట్టినవాడు అభ్యుదయ కవిత్వంలో ఈనాడే నరజాతికి పరివర్తన శుభసమయం అభ్యుదయం అని ఎలుగెత్తి చాటాడు.ఆకలి, పేదరికం నిర్మూలనకు కృషి చేయవలసిన పద్ధతులను తన రచనలలో వివరించారు. మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేశారు. హేతువాద దృష్టికి ప్రాధాన్యతనిచ్చి స్పష్టమైన అవగాహనకు, విస్పష్టమైన జీవనానికి పునాదులు వేశారు. ప్రజలను సంఘటితపరుస్తూ వాక్స్వాతంత్ర్యాన్ని రచనా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు రూపొందించారు. చారిత్రక నేపథ్యం దాటి వాస్తవిక విధానానికి వస్తే అభ్యుదయ కవితా వికాసానికి ఆరంభం నుంచే వాస్తవిక దృక్పథం కనిపిస్తుంది. అంటే ఇది భావకవిత్వంపై చేసిన తిరుగుబాటుగా వర్ణించవచ్చును. ఊహాలోకాల విహారానంతరం మానవుణ్ణి భూమి మీదకి దించినదీ కవిత్వం. పైగా సామాన్య జనజీవితంలో కవితాస్పందన కలిగించిన అభ్యుదయ కవిత్వం, అవగాహనతోపాటు అందుబాటైన కవిత్వంగా పరిణతి చెందిన ప్రక్రియగా భావించవచ్చును. ఇటువంటి ప్రయోగాలకు ఆద్యులైన వారిలో శ్రీశ్రీ ఒకరు. ప్రారంభంలో చందశ్శాస్త్రాన్ని నేర్చిన శ్రీశ్రీ కందాలు అందంగానే చెప్పాడు. సంప్రదాయ కావ్యాలు స్పష్టంగా చదివి అవగాహన చేసుకొన్నాడు. వెంగట పార్వతీశ కవుల ప్రభావంతో సంప్రదాయ పద్యాలు రచించారు. అనంతరం అపరాద పరిశోధక నవలలు రచించాడు. పురిపండా అప్పలస్వామి, కాళూరి నరసింగరావు, వడ్డాది సీతారామాంజనేయులు, నారాయణబాబు లాంటి మహామహులతో కలిసి కవితా వ్యాసంగం విశాఖపట్టణంలో నిర్వహించేవారు.తొలినాళ్లల్లో శ్రీశ్రీపై సంప్రదాయ ముద్ర ఉందనడానికి హేతువుగా ప్రభవలోని కవితా ఖండికలే ఆధారం. భావ కవిత్వ ధోరణికి సంబంధించిన ఈ కవితా ఖండికల్లో ప్రకృతి గీతాల్లోని స్వేచ్ఛా ప్రియత్వం, మేఘశకల వర్ణనం, రజనీముద్ర, ప్రకృతి వర్ణనం,మృత్యు ప్రబోదం కనిపిస్తాయి. ప్రణయానికి సంబంధించి అభిసారిక, వియోగశాంతి, నిరీక్షణ మొదలైన ఖండికలున్నాయి. ఇతరమైన వాటిల్లో తాండవ శివుని ప్రళయనర్తనం, అంతిమయాత్ర అనుతాత్విక గేయం,మతస్వీకృతి అనే లఘు కథాకావ్యం ఉన్నాయి. ఈ శీర్షికలను బట్టి చూస్తే అన్నీ భావకవితా శాఖకు సంబంధించినవిగానే తోస్తాయి. మహాప్రస్థానం ఆవిర్భావానికి కాస్తయించుమించుగా భారతదేశంలో స్వాతంత్ర్యాభిలాష పెరిగింది. కవితాపరంగా చూస్తే భావకవిత్వంపై తిరుగుబాటుగా అభ్యుదయ కవిత్వం వచ్చింది. 1929లో సుప్తాస్థికలు అనే గీతం శ్రీశ్రీ రచించారు. ఆధునిక భావాలు కలిగిన ఈ గీతం చందోబందోబస్తులను విదిలించుకుని అభ్యుదయ కవితకు అంకురార్పణ గావించినదని చెప్పవచ్చును. 1934లో రచించిన ఆకాశదీపం అనే వచన కవిత తొలివ్యవహారిక వచన కవితగాపేర్కొనవచ్చును. ఇది 1934 డిసెంబరు భారతిలో అచ్చయింది. పీడించేవాళ్లు, పీడించబడేవాళ్లు, బూర్జువాలు, పేదలు, భూస్వాములు, రైతు కూలీలున్న ఈ సమాజం ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతలకు గురవుతూ వచ్చింది. ప్రజాచైతన్యం రావడంతో జమీందారీ వ్యతిరేకోద్యమం కూడా ఏర్పడినది. ఇది ప్రజాచైతన్య ఉద్యమ కాలమనే పేర్కొనవచ్చును. ఈ కాలంలో వెలువడినదే మహాప్రస్థాన గేయం. ఇరవయ్యో శతాబ్దంలో తెలుగుసాహిత్యాన్ని శాసిస్తూ, సంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరిస్తూ అభ్యుదయ భావాలతో ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచిపోయారు. ఇది శ్రీశ్రీగారి కవితా ప్రస్థానంలో మైలురాయి. ఇందులో వాస్తవిక దృక్పథంతో రచించిన గేయాలెన్నో ఉన్నాయి.ఫ్రెంచి వారి జాతీయగీతం, హారేంద్రనాథ ఛటోపాధ్యాయ రచించిన'షురుహువా హైజంగ్' అనే గీతం, నజ్రుల్ ఇస్లాం విప్లవ గీతాలు వంటివి మహాప్రస్థానం రచనకు దోహదపడినాయి.ప్రపంచ కవుల అధ్యయనంలో లామర్సెయ్యెలా, ఇంటర్నేషనల్ బరస్‌స కవి రచించిన బెన్నాక్‌బరస్, అలెగ్జాండర్ బ్లాక్ రచించిన ది 'ట్వెల్వ్' ఎడ్గార్ అలెన్‌పో రచించిన గీతాలు మొదలైన వారితోపాటు కవి కొండల వెంకటరావు రచించిన శివరాత్రిప్రభ, గురజాడ ముత్యాల సరాలు,వేమన ఆటవెలదులు బరంపురం నవ్యసాహితీ పరిషత్తులో శిష్ట్లా చదివిన మారో మారో అనే గీతం, శంకర భగవత్పాదుల భజగోవింద శ్లోకాలు, జయదేవుని గీత గోవిందం, ద సీ, ద స్ట్రైలింగ్ సీ అనే గీతం, తిక్కన అశ్వాసాంత గద్యాలు మొదలైనవి శ్రీశ్రీని జలపాతంగా ప్రవహింపచేసే అంతర్లీన విద్యుత్తుకు కారణాలు.తన అమోఘమైన శబ్దశక్తితో ఆధునిక ఆంధ్ర కవితా ప్రపంచానికి యుగకర్తగా భాసించారు శ్రీశ్రీ.వారి పూర్తిపేరు శ్రీరంగంశ్రీనివాస రావు. సామాజికస్పృహతో కూడిన రచనలతో సమాజాన్ని చైతన్య పరచడం జనులను విరాజిల్లింపచేయడం శ్రీశ్రీగారి అపురూప ఆశయం.విశ్వాసంతో నిరంతరాభ్యాసాన్ని చేస్తూ మనసు పొరలలో నిబిడీకృతమైన కొత్త విషయాలను అనుభవిస్తూ, క్రొంగొత్త రచనలు చేస్తూ ఊహాతీత వ్యక్తిత్వాన్ని వికసింపచేసుకోవడానికి ప్రేరణ శ్రీశ్రీ. 1928 సంవత్సరంలో విశాఖపట్టణంలో జన్మించిన శ్రీశ్రీ చిన్నతనం నుంచే పద్యాలు రాస్తూ,తన తండ్రి ప్రోత్సాహంతో పదహారు సంవత్సరాలకు ప్రఖ్యాత రచయితగా పేరు పొందారు. ప్రకృతితో తాదాత్మ్యం చెంది ఆ చైతన్యంలో విరాజిల్లే అంతర్ముఖ చైతన్య స్వరూపుడు, ఆధునిక యుగకర్త శ్రీశ్రీ.ఆయన రచనలలో మార్క్సిస్టు భావాలు ఎక్కువగా కనబడతాయి. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను,నేను సైతం భువన భవనపు బావుటానై పైకిలేస్తా' అంటూ ఎలుగెత్తిన భావం శ్రీశ్రీగారి ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యం మనకు కనబడతాయి. సమాజ ప్రభావం సాహిత్యంపై ఉంటుంది.ఆయన రచనలు వాస్తవిక దృక్పథానికి ఆదర్శమై యథార్థఘటన ప్రతిబింబించే విధంగా ఉండేవి. సమాజాన్ని ముందుకు నడిపించడమే నవ్యదృక్పథం. అచేతన వస్తువులకు చేతన ధర్మాన్ని అలంకరింపచేశారు. ప్రపంచంలో ప్రతీదీ కవితామయమేననే భావన స్ఫురింపచేశారు శ్రీశ్రీ. కళ్లుంటే చూచి, వాక్కుంటే వ్రాస్తే ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం అన్నారు. శ్రీశ్రీ ప్రముఖ సినీగేయ రచయిత.ఆయన రాసిన అనేక గేయాలు ప్రజలను పరవశింపచేసాయి. ఆహుతి, అల్లూరిసీతారామరాజు, నిర్దోషి, డాక్టరు చక్రవర్తి, ఆరాధన, ఇద్దరు మిత్రులు వంటి అనేక సినిమాలకు గేయ రచనను చేశారు. అనేక డబ్బింగ్ సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. ఆయనస్వయంగా 'చెవిలో రహస్యం' అనే సినిమా తీయడానికి ప్రయత్నించి నష్టపోయారు. ఎన్నోరేడియో నాటికలువ్రాసారు. వారు అనేక దేశాలలో పర్యటించారు. అనేక బిరుదులను, సత్కారాలను సొంతం చేసుకున్నారు.విప్లవ రచయితల సంఘంస్థాపించి దానికి అధ్యక్షునిగా పనిచేశారు.నిత్యసాహితీ కృషీవలుడు. జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారు. సంపాదించిన మొత్తం పోగొట్టుకోవటం,తన అస్థిరత వల్లసాహిత్య సంఘాలలో కలహాలు రావటం వంటివి అనేక ఆయన చవిచూశారు. అయినప్పటికి ధైర్యంకోల్పోకుండా అడుగు ముందుకేశారు. ఆయన ఆలోచనలలో దాపరికం లేకపోవడంవలన అనేక సందర్భాలలో సమస్యలను ఎదుర్కొన్నారు. చమత్కార సంభాషణలలో మర్మగర్భిత మాటలలోను శ్రీశ్రీదిట్ట. ఏదీ తనం తటాతానై నీ దరికిరాదు, శోధించి సాధించాలి' కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు,అదీ చేతకాకపోతే పాకుతూపో, అంతేకాని ఒకేచోట కదలకుండా ఉండిపోకు' నువ్వు పడుకునే పరుపు నిన్ను చీదరించుకోకముందే బద్దకాన్ని వదిలించుకో' ఈ జన్మని సద్వినియోగం చేసుకోకుండా లేని జన్మ గురించి ఆలోచించటం వ్యర్థం. వంటి అనేక ప్రేరణాత్మక సందేశాలిచ్చి ప్రజలను ముఖ్యంగా యువతనుమేల్కొలిపారు. శ్రీశ్రీ శబ్దశక్తితో చాకచక్యం చూపడంతోపాటు వర్గసిద్ధాంతాన్ని వరుస క్రమంగా నడిపించాడు. సమసమాజ సిద్ధాంతం కోసం కవిత్వంద్వారా శ్రమతో నూతన వ్యవస్థ నాంది పలికాడు. మార్క్సిస్టు తత్వానికి తెలుగులో భాష్యం చెప్పినవాడు శ్రీశ్రీ. ఆధునిక యుగ్గాన్ని కవిత్వం ద్వారా నడిపించగల శక్తి శ్రీశ్రీకి మాత్రం ఉందన్నా అతిశయోక్తికాదు.'అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం' అంటూ చైతన్యదిశగా నడిపించారు. చివరిదశలో కేన్సర్ వ్యాధితో బాధపడి 1983లో జూన్ 15న తిరిగిరాని లోకాలకు పయనమయ్యారు. శ్రీశ్రీగారి చరిత్ర అనంతం.నాటికీ,నేటికీ, ఏనాటికీ సాహిత్య లోకానికి ఆదర్శప్రాయుడై మనందరిలోను నిత్య నూతనంగా జీవిస్తున్న వ్యక్తి శ్రీశ్రీ.వారికి సాహిత్య నీరాజనాలు.●


నేడు శ్రీశ్రీ జయంతి

## శ్రీ భావనారాయణ స్వామి
# కళ్యాణ వేడుకలు

కాకినాడ రూరల్,ఏప్రిల్ 29(ప్రభాతవార్త): విష్ణు క్షేత్రాలలో ఎంతో పురాతన మైన విశిష్టత కలిగిన సర్పపురి నివాసుడు శ్రీ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమైనవి. ఉదయం ఐదు గంటల నుండి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం, స్వామివారికి అలంకరణ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం పెండ్లి కుమారుడు గా ముస్తాబు చేశారు. దేవస్థానం ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకటాచార్యులు శాస్త్రోత్తంగా విశేష పూజలు, అర్చనలు చేశారు.

తరువాయి 6లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## దేశం కోసం జీవితాన్ని
## త్యాగం చేసిన మహనీయుడు
# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్**



అంబాజీపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఒక జాతికి చెందిన నాయకుడు కాదని జాతీయ నాయకుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ముక్కామల బుద్ధానగర్, ఇరుసుమండ కొత్తకాలనీలో గ్రామస్తులు, మహిళా సంఘాలు, అంబేద్కర్ యూత్, యువసేన,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన నిలువెత్తు అంబేద్కర్ విగ్రహావిష్కరణకు

తరువాయి 6లో..



## మందేశ్వర స్వామికి
# భారీగా
## తైలాభిషేకాలు

- స్వామి వారిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్

కొత్తపేట, ఏప్రిల్ 29 ( ప్రభాతవార్త) :కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో శనివారం వందలాది మంది భక్తులు స్వామివారికి తైలాభిషేకాలు నిర్వహించారు.

తరువాయి 6లో..

## రాజ్యాధికారం బిసి కులాల
# లక్ష్యం కావాలి

- బీసిలకు సముచిత స్థానం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ
- తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న నాయుడు




కాకినాడ సిటీ,ఏప్రిల్ 29,(ప్రభాతవార్త) : రాజ్యాధికారం బి సి కులాల లక్ష్యం కావాలనీ,దేశం మొత్తంలో బి సి లకు సముచిత స్థానం ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అనీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న నాయుడు పేర్కొన్నారు.బిసిల ఐక్య కార్యచరణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నగరంలో స్థానిక సూర్యకళా మందిర్ లో శనివారం టిడిపి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధికార వైసిపి పార్టీ మినహా దాదాపు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి భూస్వాములు, పెద్దరికం వాళ్ళు సూచించిన

- మిగతా 6లో..



## నాలుగేళ్ల వైసీపీ పాలనలో
# అధికశాతం ప్రజలు సంతృప్తి

- 14 ఏళ్ల టిడిపి పాలనలో ఎంచేసారో చెప్పగలరా..?

రావులపాలెం, ఏప్రిల్ 29 ( ప్రభాతవార్త) : గత నాలుగేళ్ల వైసీపీ పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డినే కోరుకుంటున్నారని ప్రభుత్వ

తరువాయి 6లో..

## విద్యుత్ ముంగిట్లో
## మంచినీటి
# కుళాయి

**ఆచెంతనే గ్యాస్ పైప్ లైన్**




అమలాపురం రూరల్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త): అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ పరిధిలో ప్రజల ప్రాణాలతో పంచాయతీ అధికారులు చెలగాటమాడుతున్నారు... ఒకే చోట ఇటు ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అటు గ్యాస్ పైప్ లైన్ ఉన్నప్పటికీ కనీస ఆలోచన లేకుండా నిర్లక్ష్యంతో పంచాయతీ అధికారులు మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించారు. ప్రమాదమని తెలిసినప్పటికీ విధిలేని పరిస్థితుల్లో స్థానికులు భయం గుప్పిట్లో ఆ కుళాయినే వినియోగించుకుం టున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... పేరూరు గ్రామ పరిధి లంకతోట, రామాంజనేయ నగర్, న్యూకాలనీలో ఒకే చోట విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, ఇంటింటికి వెళ్లే గ్యాస్ పైప్ లైన్, అక్కడే మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారు. వీటిని ఏ శాఖ అధికారులు ముందు ఏర్పాటు చేశారో తెలియదు గానీ ప్రమాదం పొదలో మంచినీటి కుళాయి కనిపిస్తోంది. ఆ ప్రాంతానికి విద్యుత్ సౌకర్యం కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడమే కాకుండా అందుకు సంబంధించిన ఫేజ్ లు,భూములోకి ఎర్త్ వైర్లు

- తరువాయి 6లో..



## సచివాలయాలలో తేలని
# 'పంచాయితీ'

- సచివాలయం భవనాలు ప్రారంభించి 8 నెలలు గడిచింది
- నేటికీ కార్యకలాపాలు పంచాయతీ భవనంలోనే

యు.కొత్తపల్లి, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) : ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే అనేక రకాల సేవలు పారదర్శకంగా, వేగంగా అందాలని సచివాలయ ఉద్యోగ వ్యవస్థను తీసుకువచ్చింది. వీటి కోసం అధునాతన వసతులతో, సౌకర్యాలతో కూడిన భవనాలను

తరువాయి 6లో..

## రాష్ట్ర ముఖ్యమంత్రి
## వైయస్ జగన్ మోహన్ రెడ్డి
# పర్యటన

- మే 5 న వాలంటీర్ కు వందనం కార్యక్రమం
- కలెక్టర్ కె.మాధవీలత

రాజమహేంద్రవరం ఏప్రిల్ 29, ప్రభాత వార్త బ్యూరో : మే 5 వ తేదీ శుక్రవారం కొవ్వూరులో "వాలంటీర్ కు వందనం" రాష్ట్ర స్థాయి వేడుకలు అత్యంత పటిష్టంగా నిర్వహించడంలో శాఖల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. శనివారం స్థానిక కొవ్వూరు

- తరువాయి 6లో..





## ప్రకృతిని శాసించే
## శక్తి మానవులకు
# లేదు..

**ప్రముఖ వేద పండితులు శ్రీరామ శర్మ**

అంబాజీపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : ఈ సృష్టిలో ప్రకృతిని సాధించడం ఎవరివల్లా కాదని అయితే వేద పఠనంతోనేప్రకృతిని ప్రసన్నం చేసుకోవచ్చని ప్రముఖ వేద పండితులు చిర్రావూరు శ్రీరామ శర్మ ఉపాచించారు. మండలంలోని తొండవరంలో శ్రీ గోదావరి మండల వేద శాస్త్ర ప్రవర్ధక సభ చారిటబుల్ ట్రస్ట్ 72వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు వేద విద్యార్థులకు వేద పరీక్షలు నిర్వహించారు గ్రామానికి చెందిన ఆకెళ్ళ సూర్యనారాయణ అవధాని

తరువాయి 6లో..

## సత్యనారాయణస్వామి
# కళ్యాణ ఏర్పాట్లు పూర్తి

**ఈఓ చంద్రశేఖర్ ఆజాద్**





అన్నవరం ఏప్రిల్ 29(ప్రభాతవార్త): అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారు బ్రహ్మోత్సవాలకు ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేసాము అని ఈఓ చంద్ర శేఖర్ ఆజాద్ తెలిపారు. కళ్యాణానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం కొండపై చలువు పందిళు ,ఆలయ ప్రాగణంలో భారీ షామియాన్లు ఏర్పాట్లు చేసాం అన్నారు.ప్రధాన ఆలయం ,ఉపాలయాలు, కళ్యాణ వేదిక వద్ద,ఆలయ ప్రాగణం వద్ద విద్యుత్ అలకరణలు చూపరలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. వాహన సేవకి వాడే పల్లకీలు,స్వామి ఉత్సవ మూర్తి విగ్రహాలు సిద్ధం చేసాం అని తెలిపారు. కొండకింద కళ్యాణం సందర్భంగా ఉత్సవ మూర్తులు తిరిగే వీధులన్నీ ప్రత్యేక విద్యుత్ అలంకరణలు జరిగింది. ఈనెల 30 వ తేదీ నుండి మే 6వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు అన్ని ఏర్పాట్లు చేసాం. ఏప్రిల్ 30 వ తేదిన స్వామివారు, అమ్మవార్ల పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె చేయడం,ఎదుర్కోలు ఉత్సవం తో ప్రారంభం

- మిగతా 6లో..

## దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

మంత్రి విశ్వరూప్ తో పాటు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ లు విచ్చేశారు. మాజీ సర్పంచ్ దేవరపల్లి చినబాలయోగి అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే చిట్టిబాబు, హరీష్ మాధుర్ లు మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరుడికీ రక్షణ, హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మేధావి అంబేడ్కర్ అన్నారు. దేశానికి దశ దిశ చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్ అని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. అంబేడ్కర్ స్త్రీ దాస్య విమోచకుడని, ఆయన రచించిన రాజ్యాంగం కారణంగానే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని రాజకీయ పదవులు, ఉద్యోగాల్లో ముందున్నారన్నారు. ఆయన ఆలోచన విస్ఫోటనాలే దేశ విజయ శిఖరాలకు కీలకమయ్యాయన్నారు. ప్రపంచ దేశాలను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్, మనం ఆచరించేందుకు ఎన్నో మంచి మార్గాల్ని చూపించారన్నారు. విద్య తోనే అనే సాంఘిక అసమానతలు తొలగిపోతాయని, ప్రతి ఒక్కరు చదువుకుని ఆయన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అంతకుముందు అంబేడ్కర్ యూత్, యువసేన, గ్రామపెద్దల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. తమ కాలనీలో అపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనాన్ని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరడంతో మంత్రి విశ్వరూప్ స్పందించి కమ్యూనిటీ భవన నిర్మానానికి అవసరమయ్యే రూ.20 లక్షలు మంజూరు చేస్తానని సభాముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి సర్పంచ్ అక్కిశెట్టి నాగమణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఎంపీటీసీలు బుడితిసత్యనారాయణమ్మ,వనచర్ల విజయ దుర్గ,కుసుమ వెంకటేష్, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ నాగాబత్తులసత్యానందరావు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, చిన్నం బాలవిజయరావు, బండారు మల్లి, అక్కిశెట్టి పెద్ద,కోట హనుమంతరావు, జనిపల్లి ఏడుకొండలు, దొమ్మేటి రాధా సూర్యనారాయణ, నీతిపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామికి భారీగా తైలాభిషేకాలు

స్వామి వారిని దర్శించుకున్న వారిలో 725 మంది తైలాభిషేకములు జరిపించుకున్నారని, తదుపరి సుమారు 400 మంది భక్తులు నేతితో చేసిన శ్రీ స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సింగం రాధ తెలిపారు. శనివారం తైలాభిషేకాలు, వివిధ ప్రత్యక్ష సేవల ద్వారా రూ.1,12,352 ఆదాయం సమకూరిందని ఆమె తెలిపారు. అలాగే ఆన్లైన్లో పరోక్ష సేవల ద్వారా ఈనెల 16వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 14 రోజులకు గాను రూ.2,25,910 ఆదాయం వచ్చిందన్నారు. అదేవిధంగా శ్రీ స్వామి వారి అన్నప్రసాద నిర్వహణకు రూ.10,945 విరాళాలు వచ్చాయని చెప్పారు. కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామి వారి చిత్రపటం, శేషవస్త్రం అందజేసారు.

## నాలుగేళ్ల వైసీపీ పాలనలో అధికశాతం ప్రజలు సంతృప్తి

విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి వైసీపీ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ తిరిగి చేసిన సర్వే వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 1.45 కోట్ల కుటుంబాలను వైసీపీ కార్యకర్తలు కలిసి ప్రభుత్వ పాలనపై అభిప్రాయ సేకరణ చేస్తే 1.10 కోట్ల మంది తమ ఫోన్ల నుంచి మిస్డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా తమ మద్దతును ప్రకటించారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న 1.05 లక్షల కుటుంబాల్లో 91,918 కుటుంబాలను తమ పార్టీ కార్యకర్తలు కలిసి అభిప్రాయ సేకరణ చేసారని, 68 వేల కుటుంబాలు జగన్ పాలనకు మద్దతు పలికాయన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రజలకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో నివేదిక రూపంలో ఇవ్వగలమని, అలాగే 14 ఏళ్ల టీడీపీ పాలనలో ఏం చేసారో కాగితంపై చూపగలరా అని సవాల్ విసిరారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం తప్పని చెబుతున్న టీడీపీ తాము అధికారంలోకి వస్తే ఆ పథకాలను అమలు చేయమని చెప్పకనే చెబుతోందని ప్రజలు దీనిని గమనించాలన్నారు. చేయూత, అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, వతి దీవెన వంటి పథకాలను అమలు చేయాలా వద్దా అని సర్వేలో అడిగితే 100 శాతం అమలు చేయాలని ప్రజలు కోరారన్నారు.ఇదేం కర్మ అంటూ కార్యక్రమాలు చేస్తున్న టీడీపీ నాయకులకు భవిష్యత్తులో ఆ కర్మే మిగులుతుందని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు కుడిపూడి శ్రీనివాస్, బోనం సాయిబాబా, గూడపాటి రమాదేవి, ఎంపీపి లు మార్గాన గంగాధరరావు, తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ లు కర్రి గోవింద కృష్ణారెడ్డి, దొమ్మేటి అర్జునరావు, మాజీ జడ్పీటీసీలు సాకా ప్రసన్న కుమార్, బొక్కా వెంకట లక్ష్మీ, గొలుగూరి మునిరెడ్డి, ముత్యాల వీర భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ముంగిట్లో మంచినీటి కుళాయి

ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం ప్రమాదకరమంటూ హెచ్చరిక బోర్డును సైతం నెలకొల్పారు. అలాగే ఇంటింటికి గ్యాస్ సరఫరాలో భాగంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉన్నచోట మీదుగానే జీజీపీఎల్ గ్యాస్ పైప్ లైన్ నడిపారు. సరియైన జాగ్రత్తలు పాటించకపోతే ఈ గ్యాస్ పైప్ లైన్ కూడా అత్యంత ప్రమాదకరమే. ఇలాంటి ప్రమాదకర ప్రాంతంలో పంచాయతీ అధికారులు మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించారు. ఒకవేళ కుళాయి సౌకర్యం కల్పించిన తరువాతే ఇటు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, అటు గ్యాస్ పైప్ లైన్ ను ఆయా శాఖ అధికారులు వేసి ఉంటే ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకునైన మంచినీటి కుళాయిని వేరే ప్రాంతానికి మార్చే ప్రయత్నం కూడా పంచాయతీ అధికారులు చేయడం లేదు. దీనిని బట్టి చూస్తుంటే పంచాయతీ అధికారుల పనితీరు స్పష్టంగా అర్థమవుతోంది. ఆ ప్రాంతం ప్రమాదకరమని స్థానికులకు తెలిసినప్పటికీ విధిలేని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆ కుళాయి సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. మంచినీళ్లు నింపుకున్న డబ్బాలు, బాటిల్స్ ను ఆ ప్రమాదకర ప్రదేశంలోనే భద్రపరుచుకుంటున్నారు. ఇటీవల ఆ ప్రాంతంలో భూమిలో నుండి పొగలు రావడంతో ఈ మూడు శాఖల అధికారులు అక్కడకు చేరుకున్నారు. అయినప్పటికీ కళ్ళ ఎదుట కనిపిస్తున్న ప్రమాదాన్ని చూసి చూడనట్లు వదిలేశారు. కలిసొచ్చే వాటిపై చూపించే అత్యుత్సాహం ప్రజల ప్రాణాల విషయంలో చూపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పెను ప్రమాదం జరిగితేనే గాని కుళాయిని సురక్షిత ప్రాంతానికి మర్చరంటూ స్థానికులు సెటైర్లు వేస్తున్నారు. అయితే పంచాయతీ అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజల ప్రాణాలను కాపాడతారో లేక మనకెందుకులే అన్నట్లుగా వదిలేస్తారో వేచి చూద్దాం.

## రాజ్యాధికారం బిసి కులాల లక్ష్యం కావాలి

రాజకీయ పార్టీల కి ఒట్లేయడం తప్ప నచ్చిన వారికి ఓటేసే తెగింపు లేని రోజుల్లో 1983 సంవత్సరంలో ఎన్టీ రామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించి రాజకీయ విప్లవాన్ని తీసుకొచ్చి బీసీలకు చట్ట సభల్లో సర్వోన్నత స్థానం కల్పించి అప్పటి వరకు బానిసలా చూసిన రాజకీయ పార్టీలకు బిసిల బలం ప్రాముఖ్యత తో కనువిప్పు కలిగించిన ఘనత తెలుగు దేశం పార్టీదే అని, తెలుగు దేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ఆత్మగౌరవాన్ని, ప్రాధాన్యతను కల్పించినదని ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం బీసీలపై కక్షగట్టినదని పలువురు పేర్కొన్నారు. బీసీ సమస్యలపై సవివరంగా ఒక మేనిఫెస్టోను విడుదల చేస్తామని, వైకాపా ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామని పేర్కొన్నారు. కార్యక్రామానికి ప్రజా సంఘాలకు, రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వారంతా అధికార వైకాపా ప్రభుత్వం బీసీల గొంతు నొక్కుతుందంటూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభించారు.

ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలే అండగా, బలంగా ఉన్నారని అందువల్ల బీసీ సమస్యలను అధ్యయనం చేసి త్వరలోనే ఒక మేనిఫెస్టోని తమ కమిటీ ఆధ్వర్యంలో తీసుకొస్తామన్నారు. అలాగే ఈ గడిచిన నాలుగేళ్లలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు వైకాపా ప్రభుత్వం చేసింది ఏమీ లేదని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ జగన్ బాబాయ్ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర ఉంచేలా చేశారన్నారు. 54 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్లు ఒక్క రూపాయి కూడా నిధులను విడుదల చేయకుండా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ వారిని మోసం చేశారన్నారు. తమ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు సుమారు వంద నుండి రెండు వందల కోట్ల రూపాయలు మిగిల్చిందని దాన్ని ఆ కార్పొరేషన్లకు ఖర్చు చేయకపోగా ఆ నిధులను పక్కదారికి మళ్ళించారని చెప్పారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశం కల్పిస్తామని గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే ప్రస్తుతం జగన్ ప్రభుత్వం 24% తగ్గించి వారిపై కక్ష సాధించిందన్నారు. 1996లో లోటు బడ్జెట్తో ఉన్న రాష్ట్రానికి సీఎం చంద్రబాబు తమ దూర దృష్టితో ఆర్థికంగా ఆంధ్రాను బలోపేతం చేశారన్నారు. ప్రస్తుతం జగన్ ముందుచూపు లేకపోవడం, అతని అవినీతి వల్ల పరిశ్రమలు రాక ఆంధ్ర ప్రదేశ్ అప్పుల్లో కూరుకుపోయిందని అచ్చన్నాయుడు విమర్శించాడు. తెలుగుదేశం పార్టీకి బీసీలే నాటి నుంచి నేటి వరకు అండగా ఉన్నారని మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే బీసీలకు అవసరమైన నిధులను ఏర్పాటు చేసి తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో సమగ్ర జన గణన జరగాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, గత నాలుగేళ్లలో దారి మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలని, రిజర్వేషన్లను 34 శాతానికి కల్పించాలని, బీసీలపై దాడుల నియంత్రణ చట్టం కావాలని, నామినేట్ పదవుల్లో బీసీలకు తొలి ప్రాధాన్యత వంటి పలు తీర్మానాలను ఆమోదించారు.

ఈ సమావేశానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించగా ఇంకా నాయకులు యనమల రామకృష్ణుడు, కిమిడి కళా వెంకట్రావు, రెడ్డి సుబ్రమణ్యం, కెఎస్ జవహర్, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), దువ్వారపు రామారావు, బండారు సత్య నారాయణ మూర్తి, జ్యోతుల నవీన్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు, కిమిడి కళా వెంకట్రావు, సిపిఐ రాష్ట్ర సభ్యులు తాటిపాక మధు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దువ్వా శేష బాబ్జి, జగ్గారపు మల్లికార్జున్ , మాకిరెడ్డి భాస్కర్ గణేష్, పిట్టా వరప్రసాద్, గొల్లపల్లి సూర్యారావు, ఆదిరెడ్డి అప్పారావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి,సిటీ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన

ఆర్డీవో కార్యాలయంలో సిఎం పర్యటన పై జిల్లా, డివిజన్, మండల వారిగా ముందస్తు కార్యాచరణ పై కలెక్టర్ కె.మాధవీలత, జేసీ ఎన్. తేజ్ భరత్, డి ఆర్వో జీ. నరసింహం లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మే 5 వ తేదీ న " వాలంటీర్ కు వందనం " కార్యక్రమంలో , ముఖ్య అతిథిగా హాజరు కానున్నరన్నారు. ఈ పర్యటన విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ నిబద్ధత తో కూడి పని చేసే క్రమంలో సమన్వయం ఉండాలన్నారు. జిల్లా ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రావడం ఏడోవసారి అన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవడం ద్వారా ఆయా పర్యటన లను విజయవంతంగా నిర్వహించుకో గలమన్నారు. మే 5 న జరుపుతున్న వాలంటీర్ కు వందనం కార్యక్రమాన్ని అదే తరహాలో విజయవంతం చెయ్యాల్సి ఉందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు క్రమ పద్ధతిలో సకాలంలో చేరువ చెయ్యడంలో వాలంటీర్ల యొక్క పాత్ర ప్రధానమైనదన్నారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన పౌర సేవలు అందచేసే క్రమంలో రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ తీసుకుని రావడం జరిగిందన్నారు. అటువంటి వాలంటీర్ సేవల గుర్తింపు గా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా తగిన మెడికల్ క్యాంపులు, అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్దం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసి, రవాణా శాఖ అధికారులు తగిన వాహనాలు సిద్దం చేసుకొని ఆయా మండలాలకు ముందస్తుగా రూట్ మ్యాప్ మేరకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ వేసవి దృష్ట్యా రోడ్ షో, బహిరంగ సభ వద్ద తగిన 108 అంబులెన్స్ వాహనాలు, మెడికల్ క్యాంపు, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. ఆయా నియోజకవర్గాల వారీగా స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రోడ్ షో కు ఎటువంటి ఆటంకం కలుగకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఆధ్వర్యంలో సిఎం బహిరంగ సభకు హాజరు కానున్న స్వయం సహాయక సంఘాలు, వాలంటీర్ లతో సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్వో జీ. నరసింహులు, ఆర్డీవో లు ఎస్. మల్లి బాబు, ఏ. చైత్ర వర్షిణి, డిసిహెచ్ఎ డా. ఎమ్. సనత్ కుమారి, సీపీఓ కె.ప్రకాష్ రావు, డ్వామా పీ డి జిఎస్ రామగోపాల్, డి. పి. ఓ, పి. జగదాంబ, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి, కే.కృష్ణా రావు, డి ఎల్ డిఓ పి. వీణా దేవి, డీఎస్ ఓ పి. ప్రసాద రావు, పలువురు జిల్లా శాఖా అధికారులు , తది తరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : మంత్రి విశ్వరూప్

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సూచించారు. అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పరిధి పసిడిచెరువు వద్ద నూతనంగా నిర్మించిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి విశ్వరూప్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు కామనగరవు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన వహించారు. మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కష్టించి రచించిన భారత రాజ్యాంగం ఈ దేశానికి దిశ నిర్దేశం చేస్తుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగంలో హక్కులు పొందుపరిచారని వివరించారు. అంబేద్కర్ కొందరు వాడు కాదని, అందరివాడని, ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరు గుర్తించి ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఆయన వ్రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా చదివితే అందరికీ ఏవిధంగా హక్కులు కల్పించారో స్పష్టంగా అర్థమవుతుందన్నారు.



అందువల్ల అంబేద్కర్ ను మనస్ఫూర్తిగా అందరివాడుగా చూడాలంటూ మంత్రి విశ్వరూప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక నాయకులు డిబి లోక్,జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, మెండు రమేష్ బాబు, సరెళ్ల రామకృష్ణ, ఉండ్రు బాబ్జి, పెయ్యాల శ్రీనివాస్ రావు, జడ్పీటీసీలు పందిరి శ్రీహరి రాంగోపాల్, గెడ్డం సంపదరావు, ఎంపీటీసీ మెండు గంగాభవాని ప్రసాద్, నక్కా సంపత్ కుమార్, ములపర్తి శ్రీను, మాకే చిన్న, పందిరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడే బహిరంగ సభను జయప్రదం చేయండి

**రాజనగరం ఏప్రిల్ 29 (ప్రభాత వార్త) :** సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు తదితర సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన రాజనగరం మీదుగా సూర్యాపేట వరకు జరుగుతుందని ప్రదర్శనంతరం సూర్యరావుపేటలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు 137 వ మే డే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రాజానగరం సూర్యారావుపేటలో మహిళలు రైతు కూలీ సంఘం కార్యకర్తలు కార్మికులు కరపత్రాల పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జె సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్మిక లను ఏకం చేస్తూ మేడే కార్యక్రమాన్ని రాజానగరం ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు కష్టజీవుల ప్రపంచ శ్రామికుల దినమైన మేడేను ప్రతి ఒక్క కార్మికులు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 40 లేబర్ చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడులగా తీసుకొచ్చాయని దీనిని




వెంటనే విరమించుకోవాలని కార్మికుల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని మేడే కార్యక్రమాన్ని అదే డిమాండ్ తో కార్మికుల నిర్వహిస్తున్నాయని వారు అన్నారు రాజనగరంలో జరుగు మేడే ప్రదర్శనను సూర్యారావుపేటలో జరుగు బహిరంగ సభలను జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చా ఈ ప్రచార కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు బ్రాహ్మణపల్లి భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు గొన్నూరు సాయి,బులిసేటి సత్యవతి, తుమ్మల కళావతి,గొనూరు అరువాలమ్మ,తమర్ల గౌరి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**గండేపల్లి ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):** ఆరోతరగతి నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాశాఖాధికారి కె.హెచ్.నాయక్ తెలిపారు.నవోదయ విద్యాలయ పెద్దాపురం నందు ప్రవేశానికి సంబంధించి ఆరవ తరగతి కొరకు పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని దరఖాస్తు చేసుకున్న 206 మంది విద్యార్థులకు పరీక్షా కేంద్రాన్ని కేటాయించగా వీరిలో 184 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.22 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదన్నారు.ఈ పరీక్షకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండేపల్లి ఉపాధ్యాయులు ఏ వి ఆర్ శర్మ చీఫ్ సూపర్డెంట్ గాను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లూరు ప్రధానోపాధ్యాయురాలు పి నాగమణి డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా వ్యవహరించారన్నారు.

## సచివాలయాలలో తేలని 'పంచాయితీ'

కూడా నిర్మాణాలు కూడా చేపట్టింది. నిర్మాణం పూర్తయిన సచివాలయాలలో ఆయా గ్రామాల ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. మండలంలోని ఉప్పాడ, ఎండపల్లి, ఇసుకపల్లి గ్రామాలలో గ్రామ సచివాలయాలు పూర్తయి ఇప్పటికే సేవలు అందిస్తున్నాయి. అయితే కొండవరంలో 2 సచివాలయ భవనాలు నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత గత సంవత్సరం ఆగస్టు 13న ప్రారంభించారు. సచివాలయ భవనాలు ప్రారంభించి ఎనిమిది నెలలు గడిచినా నేటికీ పాత పంచాయతీ భవనంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తుండడంతో తేలని 'పంచాయతీ' ఏదో ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు. దీనికి కారణం సచివాలయ భవనాల నిర్మాణాలకు సంబంధించి నిధులు సరిపోకపోవడంతో ఒక్కో సచివాలయ భవనానికి రూ.5 లక్షలు చొప్పున రూ.10లక్షలు పంచాయితీ నిధుల నుంచి సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నాలు జరిగాయట. పంచాయతీలకు వచ్చే నిధులు అరకొరగానే ఉండడంతో పారిశుధ్యానికి సంబంధించి ఖర్చయిపోతుంటే పంచాయతీ నుండి ఏ విధంగా ఇవ్వడం జరుగుతుందని గ్రామ సర్పంచి వాదనగా ఉందని రాజకీయ వర్గాల్లో చెప్పుకుంటున్నారు. ఈ సచివాలయ భవనాలు నిర్మాణాలను అధికార పార్టీకి చెందిన వ్యక్తి చేపట్టగా సర్పంచి టిడిపి పార్టీ. సచివాలయ భవనాలలో కార్యకలాపాలు ప్రారంభిస్తే తనకు రావాల్సిన బిల్లు బకాయి రాదేమోనని సదరు నాయకుని ఆలోచనగా చెప్పుకుంటున్నారు. వీరి పంచాయతీ తేలేదన్నడో, సచివాలయ భవనాలలో కార్యకలాపాలు నిర్వహించేది ఎప్పుడోనని కొండవరం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## సత్యనారాయణస్వామి కళ్యాణ ఏర్పాట్లు పూర్తి

కానున్న కళ్యాణ ఉత్సవాలు. ఈసారి స్వామికి తొలిసారిగా గోటి తలంబ్రాలు వేసేలా ఏర్పాట్లు చేసాం అని ఈఓ అన్నారు. మే 1 తేదీన రాత్రి 9.30 గంటలకు అత్యంత వైభవంగా స్వామి వారి దివ్య కళ్యాణం జరుగుతాది అని తెలిపారు. కళ్యాణము రోజు సాయంత్రం నుండి భక్తుల కు కొండ దిగువు నుండి రత్నగిరి, అలాగే సత్యగిరికి ఉచితంగా బస్సు సర్వీసులు నడుపుతాము అని,ఉచితంగా భక్తులందరికి ప్రసాదం పంపిణీ చేస్తాం అన్నారు.మే 5 వ తేదీన పంపా సరోవరం లో స్వామివారు, అమ్మవార్ల చక్రస్నానం జరుపబడును అని మే 6వ తేదీన పుష్ప యాగం తో ఉత్సవాలు ముగుస్తాయి అని అన్నారు. బ్రహ్మోత్సవాలు కు విచ్చేసే భక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సర్వం సిద్ధంచేసాం.ట్రాఫిక్ నియంత్రణ కు సత్యగిరి పై ప్రత్యేక ఏర్పాట్లు చేసామని తెలిపిన ఈఓ ఆజాద్ తెలిపారు. మే 1తేదీన జరిగే సత్యదేవుని దివ్య కళ్యాణానికి భక్తులందరు విచ్చేసి తరిస్తారని ఆసిస్తున్నాం అని ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి శ్రీనివాస్ శర్మ కోరారు.

## శ్రీ భావనారాయణ స్వామి కళ్యాణ వేడుకలు



ఆలయ కార్యనిర్వహణాధికారి జొన్నాడ భీమశంకరం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పుల్లా నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ శనివారం సాయంత్రం ధ్వజారోహణ, కళ్యాణ మహెూత్సవానికి అంకురార్పణ, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని గరుడ పొంగలి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు పుల్లా చందు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కుమార్, శ్రీనివాస్, అర్చకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని శాసించే శక్తి మానవులకు లేదు..

(మేఘనాథ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేద పరీక్షలలో సుమారు 250 మంది వేద విద్యార్థులు ఉభయగోదావరి జిల్లాల నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి కడియాల వెంకట సీతారామ ఘనపాటి, తంగిరాల సుబ్రహ్మణ్య శర్మ అవధాని, చింతా చలపతి శర్మ, ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్యంలు పరీక్షాధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా 33మంది విద్యార్థులకు అర్హత పట్టాలు పంపిణీ చేశారు. మిగిలిన విద్యార్థుల వేద విద్య వివిధ దశలలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టా వఝుల సూర్యనారాయణ మూర్తి, ఆకెళ్ల వెంకట కృష్ణ కామేశ్వర శర్మ, అయ్యగారి లక్ష్మీనరసింహమూర్తి, ఏడిద సుబ్రహ్మణ్య శర్మ, భమిడిపాటి యజ్ఞేశ్వర ప్రసాద్ గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు వేద స్వస్తి గావించారు.

## రోడ్డు ప్రమాదంలో తాత మనవరాలు తీవ్ర గాయాలు

**ముమ్మిడివరం ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మోటార్ సైకిల్ పై వెళుతున్న తాత మనవరాలు హైవే రోడ్డును దాటుతుండగా కారు ఢీకొనడంతో వారి ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి క్రాప చింతలపూడి కి చెందిన రామాయణం సూర్యప్రకాశరావు (బాబులు) అతని మనవరాలు వలవల ఝాన్సీ లు ముమ్మిడివరం నుండి ఇంటికి స్కూటీ వెళుండగా అంతర్వేది మండలం కేశవ దాసు పాలెం చెందిన చెల్లుబోయిన దుర్గాప్రసాద్ కాకినాడ వైపు వెళుతూ కొండాలమ్మ బైపాస్ రోడ్ లో రోడ్డు దాటుతున్న తాతా-మనవరాలను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో రామాయణం సూర్యప్రకాష్ రావు అతని మనవరాలు ఝాన్సీలు తీవ్రంగా గాయపడ్డారు దీంతో వారిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి




**ముమ్మిడివరం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఫ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపట్టే చర్యలను సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం సామాజిక ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ డయానా పేర్కొన్నారు ప్రధానమంత్రి టీవీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ డయానా పాల్గొని మాట్లాడారు క్షయ వ్యాధి అంటువ్యాధిని ఊపిరితిత్తులకు సంబంధించింది అయినా శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉందన్నారు ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముమ్మిడివరం పరిసర ప్రాంతాల్లో తమ సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు పోషకాహార కిట్లు అందిస్తున్నామన్నారు ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులతో పాటు రాగి పిండి పళ్ళు కోడిగుడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వి శ్రీనివాసరావు టి వెంకటలక్ష్మి సంస్థ సభ్యులు సిహెచ్ శ్రీనివాసరావు జి శ్రీనివాసరావు కార్తీక్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు



**ముమ్మిడివరం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** : వాతావరణం లో మార్పులు కారణంగా శనివారం ఆకస్మికంగా కురిసిన వర్షంతో రబీ వరి చేలు మసూల్లుకు ఆటంకం ఏర్పడింది శనివారం మధ్యాహ్నం ఆకాశంలో మేఘాలు దట్టంగా అలుముకుని వర్షం కురవడంతో యంత్రాలతో పోసి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది రబీ వరిచేలు పంట దశకు చేరుకోవడంతో రైతులంతా ముమ్మరంగా వ్యవసాయ పనులు చేపట్టారు గత శని ఆది సోమవారాల్లో వర్షాలు కురవడంతో ముందుగా మాసుల్లు చేపట్టిన 83 80 ఎకరాల్లో పనల మీద ఉన్న వరి కళ్ళల్లో ఉన్న ధాన్యం తడిసింది మళ్లీ తాజాగా శనివారం కురిసిన వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కళ్ళల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది తడిచిన ధాన్యాన్ని రైతులు మెరక ప్రాంతాల్లోకి తరలించే పనుల్లో నిమగ్నం అయ్యారు

## ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుంది



**సఖినేటిపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** : మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద రావు అన్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లవపాలెం ఫిషింగ్ హార్బర్ వద్ద మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేట విరామం సమయంలో మత్స్యకార భరోసా ద్వారా వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరా మల్లికార్జునరావు,జెడ్పీటీసీ అన్నపూర్ణ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కేఎస్ఎన్ రాజు,ముప్పర్తి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైబర్ బోట్ల తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం

### రూ.12 లక్షల వరకు ఆస్తి నష్టం



**తాళ్లరేవు ఏప్రిల్ 29, ప్రభాతవార్త** : కాకినాడ జిల్లా తాళ్లరేవు బైపాస్ రహదా రిలోని సుబ్బారాయుని దిమ్మ సమీపంలోని జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ యూనిట్లో శు క్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. గుత్తుల శ్రీని వాస్ కు చెందిన ఈ తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. మెటీరియల్తో పాటు సుమారు 42కిపైగా చెరువులకు ఉపయోగించే ఫైబర్ బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలార్పేం దుకు ప్రయత్నించి అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపకవాహనాలకు సమాచారం ఇచ్చారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. కాకినాడ జగన్నాథపురం నుంచి ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపుచేసింది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతోప్రాణ నష్టం తప్పింది. ఈ ఫైబర్ యూనిట్ పైనుంచి హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే రాపాక



**మామిడికుదురు.ఏప్రిల్29 ప్రభాతవార్త** : విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం మండలం లోని గోగన్నమఠం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా దాతలు,గురువులు,పూర్వపు విద్యార్థులను ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1923లో ప్రారంబయమైన ఈ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలు జరుపుకోవడం హర్షనీయమన్నారు.పూర్వం చదువుకోవడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారని ప్రస్తుత కాలంలోప్రభుత్వం ప్రతీ ఒక్కరూ చదువుకోవడానికి అన్ని గ్రామాలలో పాఠశాలలను నిర్మించిందన్నారు.ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూపతిరాజు లక్ష్మి, సర్పంచ్ అల్లు విజయలక్ష్మి,పిఎసీఎస్ చైర్మన్ సాగి పిఆర్వీఎస్ఎస్ నరసింహవర్మ(బాబు),పిఎంసి కమిటీ ఛైర్మన్ వాతాడి సూరిబాబు, ఎంఇఓ కోన హెలీనా,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భావిశెట్టి నాగేశ్వరరావు,భూపతిరాజు సత్తిబాబు రాజు,మాజీ సర్పంచ్లు చిగురుపాటి పెద్దిరాజు,భూపతి ఆంజనేయరాజు,సాగి సత్యనారాయణరాజు,లంకే శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# “ధవళేశ్వరంలో జనసేన అభ్యర్థి దుర్గేష్‌కి గ్రామస్థులు బ్రహ్మరధం “



**ధవళేశ్వరం, ఏప్రిల్,29 (ప్రభాత వార్త)** : జనచైతన్య శంఖా రావం పేరిట జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ ధవలేశ్వరంలో చేపట్టిన కార్యక్రమానికి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. ధవలేశ్వరం గ్రామంలో గత 17 రోజులుగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారైన కందుల దుర్గేష్ ధవలేశ్వరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుండగా ఎక్కడికక్కడ మహిళలు పూలు జల్లుతూ, తిలకాలు దిద్దుతూ , హారతులు ఇస్తూ తమ పేటలోకి ఘనంగా ఆహ్వానిస్తూ కాబోయే ఎమ్మెల్యే అంటూ ఆశీర్వదిస్తున్నారు. యువకులు పెద్ద ఎత్తున కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేస్తూ కందులను తమ ఇళ్లకు ఆహ్వానిస్తున్నారు .గత 17 రోజుల నుంచి కందుల నిర్వహిస్తున్న ఇంటింటా ప్రచార కార్యక్రమం గ్రామములో సందడిగా జరుగుతోంది . రథం వీధికి చెందిన ఎడ్ల మహేష్, ఎడ్ల వెంకటేష్ వంటి యువ నాయకులు కందుల దుర్గేష్ ను గ్రామంలోని గొల్లపేట, మసీదు వీధి ,జాలారిపేట ప్రధాన రహదారి ,కొత్తపేట, రథం వీధి, గొల్లపేట తదితర ఏరియాలలో ప్రచారం నిర్వహిస్తూ మహిళలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పవన్ కళ్యాన్ ముఖ్యమంత్రి అవుతారని మీ అందరి సమస్యలను నేను ఏడాదిలోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీకి మద్దతు ఇవ్వండని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కందుల దుర్గేష్ కోరారు . సర్ ఆర్థర్ కాటన్ రాజమండ్రి రూరల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణను ఆయన ఇంటి వద్ద జరుగుతున్న ప్రచారంలో కలిసిన దుర్గేష్ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆప్యాయంగా ఆ లింగనం చేసుకున్నారు. ఇటీవల మరణించిన జనసేన క్రియాశీల సభ్యుడు బదిరెడ్డి ముత్యాలరావుకు రూ. లు ఐదు లక్షల చెక్కును నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహేష్ ప్రసాద్ల వాసు ,గొర్రె రమేష్ , మేక సత్యనారాయణ, లంక శ్రీను, మట్టపర్తి నాగరాజు, ఎడ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం జ్యోతుల




**జగ్గంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త** : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించాల నే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు మేగా సర్వేలో కోటి 50 లక్షలు కుటుంబాలకు వైఎస్ఆర్ చేరువైందని చంటిబాబు అన్నారు. ప్రభుత్వ పాలనపై 80 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని భారీ మెగా పీపుల్స్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు నిలిచిందనీ చంటిబాబు పేర్కొన్నారు. మే 9 నుండి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో సుదీర్ఘకాలంగా ఉన్న సమస్యలను సీఎంఓ కార్యాలయం దృష్టికి తీసుకెళ్తే వాటి సమస్యలు పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు నియోజకవర్గంలో 88 సచివాలయం ఉండగా ఒక్కో సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు వాలంటీర్లు గృహ సారుదులు కలిపి సుమారు 50 మంది టీం తో ప్రజల వద్దకు వెళ్తున్నామని వారికున్న సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి జన్మభూమి కమిటీ సభ్యులు సంతకం పెడితేనే కానీ పనులు పూర్తవని పరిస్థితులు ఉన్నాయని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఆదరిస్తున్నారని 2024లో జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు పట్టం కడతారని చంటిబాబు అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు తోట రవి, బాబు , రఘురాం ,చలగల దొరబాబు, సంస్కృతి విభాగం జిల్లా అధ్యక్షులు పెద్దాడ రాజబాబు , బుర్రి చక్ర బాబు, రాంబాబు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ దంపతులకు సన్మానం



**అమలాపురం రూరల్ ,ఏప్రిల్ 29,(ప్రభాతవార్త)**: నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతీగా అవార్డు పొందిన అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ దంపతులను ఘనంగా సన్మానించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో పలువురు ప్రసంగించారు. గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ ప్రసన్న ప్రవీణ్ దంపతుల సేవలను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డును అందించడం ఎంతో హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అనంతరం సర్పంచ్ దంపతులకు దుస్సాల్వ కప్పి పూల మాలలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్టా సత్యబాబ్, స్వాతి వీఆర్వో దొరబాబు, గుత్తుల పార్థు, నల్లా సతీష్, రేలంగి శ్రీను, రేలంగి ఏసు, కరాటం గణపతి, కళ, వెంకటలక్ష్మి, రాజులపూడి మహేష్, యెరుబండి నాగబాబు, లావణ్య, విజయలక్ష్మి, జ్యోతి, చంద్రకళ, రేలంగి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులు సంఘటితంగా మెలగాలి : బత్తుల



**కోరుకొండ ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలంమధురపూడి గ్రామంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జన సైనికుల సంఘటితను చాటే విధంగా మధురపూడి గ్రామంలో పర్యటించగా ఆమెకు జన సైనికులు సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ జనసైనికులుమేడిశెట్టి మాణిక్యాలరావు నూతన గృహప్రవేశ వేడుకలలో ఆమె పాల్గొని మాణిక్యాలరావు దంపతులకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసైనికులు మంచికార్యక్రమాలలోనైనా, ఆపదలోనైనా అంతా ఏకత్వంగా నిలిచి ఆ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలని జనసైనికులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆమెవెంట ఆకుల ముత్యాలరావు, కోనే కృష్ణ, కొండపల్లి బాలాజీ, ఆకుల శ్రీనివాస్, ఆకుల వెంకటరమణ, నందే ప్రసాద్,ఎమ్.శ్రీని, సోడసాని నగేష్, మాదారపు గంగారావు, మేడిశెట్టి వీరబాబు, కొత్తపల్లి చిన్న, ఆకుల వీరబాబు, ఆకుల సతీష్, జి.రాంబాబు, ఆకుల సురేష్,పలువురు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## బొబ్బిలంకలో బత్తులకు జననీరాజనం



**సీతానగరం ఏప్రిల్ 29 ప్రభాతవార్త** : మండలంలో బొబ్బిలంక గ్రామంలో జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి పర్యటనకు పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. జనం కోసం జనసేన మహా పాదయాత్రలో భాగంగా మహిళలకు బొట్టు పెట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి పార్టీ కరపత్రాలను పంచుతూ బ్యాడ్జ్ లు, కీచైన్లు అందిస్తూ రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి సహకరించాలని అన్నారు. అవినీతి రహిత సుపరిపాలన, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతి భద్రతలు, జీవనోపాధి మొదలగు అంశాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఒక స్పష్టమైన విధానం జనసేన పార్టీకి ఉందని కావున ప్రతీ ఒక్కరూ జనసేనను ఆదరించాలని కోరారు. ఇప్పటికే ప్రజలలో పెరిగిన ప్రజాదరణకు జనసేన విజయం ఖాయమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, మద్దాల యేసుపాదం, నాగారపు సత్తిబాబు, తూముల పండు, తూముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై అధికారులతో సమావేశం

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు

**గోకవరం ఏప్రిల్ 29ప్రభాత వార్త** : గోకవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు రైతులు పడుతున్న సమస్యలపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు రైతులు పండించే ధాన్యం రకం 1156 కొనుగోలు అంశాలపై అధికారుల రైతుల సమక్షంలో సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి జడ్పిటిసి,దాసరి శ్రీ రంగ రమేష్ ఎమ్మార్వో శ్రీనివాస్ ఎండిఓ ,అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు రైతుల ప్రస్తావించిన సమస్యలపై ఎమ్మార్వో అగ్రికల్చర్ అధికారులు వారి సమస్యల పట్ల పలు సూచనలు సలహాలు అందించి సమాధానం ఇచ్చారు.1156 రకం దాన్యం గోకవరం మండలం 550 ఎకరాల్లో పండించారని అవి కొద్దిగా ముక్క అవుతున్నాయని దానివలన క్వింటాలకు 6 కేజీల నుంచి 20 కేజీల వరకు ధాన్యం రేటు తగ్గిస్తున్నారని రైతులు అధికారులను అడిగారు ఎమ్మార్వో దీని కోసం ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ నునియమించడం జరిగింది తెలిపారు వీరు ధాన్యం ముక్క ఎంత అవుతుందో దానికి ఎంత తగ్గించవచ్చో రైతుకి మిల్లర్ కి తెలియచేస్తారని అన్నారు ఇతర అంశాలపై నేరుగా మాకు తెలియపరచాలని చెప్పారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్ నరాల శెట్టి,నరసయ్య టౌన్ కన్వీనర్ చింతల అనిల్ మండలంలో ఉన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానాం ఏప్రిల్ 29,ప్రభాత వార్త** : యానాం నియోజకవర్గం యానాం తాగునీటి అవసరాలను తీర్చే 55 ఎకరాల చెరువులను శనివారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిశీలించారు. పిల్లంక - బ్రహ్మపురి ఫ్రెంచ్ కెనాల్ నుంచి వస్తున్న నీరు 55 ఎకరాల చెరువులో నిండుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆ దిశగా కాకినాడ జిల్లా కలెక్టర్ తో సమస్య గూర్చి అనేక సార్లు విన్నవించామన్నారు. అంతే కాకుండా దవిలేశ్వరం ఇరిగేషన్ అధికారులు ను సైతం వారి కార్యాలయం లో కలసి ప్రత్యేక నీటి వంతు ఇవ్వాలని కోరినట్లు దానికి వారు పూర్తి గా సహకరించారన్నారు. అన్ని ప్రయత్నాలు ఫలించడం తో నీరు వస్తుందన్నారు. ప్రజలు నీటిని పొదుపు గా వాడాలని విజ్ఞప్తి చేశారు.

## మెడలో పుస్తులతాడు లాక్కుని చోరీ

**గండేపల్లి ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)**: గండేపల్లి మండలం మురారి గ్రామ శివారులో రోడ్డు ప్రక్కనే అంబటి బుల్లీ వెంకట్రావు పాన్ షాపు లో అతని భార్య గణికళ మెడలో పుస్తులతాడు లాక్కుని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని గండేపల్లి ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై పాన్ షాప్ కు వచ్చి ఆమెను సోడాబాటులు అడిగినట్లు ఆమె సోడా బాటిల్ ఇస్తుండగా అకస్మాత్తుగా ఆ వ్యక్తులు ఆమె మెడలోని మూడు కాసుల మంగళసూత్రాలు గల తాడును లాక్కుని మోటార్ సైకిల్ పై పరారయినట్లు గణికళ భర్త వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు.

## పీఎండియస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**పిఠాపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** : ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యం లో పిఠాపురం మండలం లో పీఎండియస్ (నవధాన్యాలు) 30 రకాల విత్తనాలు పై ప్రచార వాల్ పోస్టర్ ను శనివారం పిఠాపురం మండల అధ్యక్ష్యులు కన్నాబత్తుల కామేశ్వరరావు , మండల వై. యస్. ఆర్. పార్టీ ప్రెసిడెంట్ జవ్వాది నాయుడు లు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవధాన్యాలు రుతుపవనాలు రాకముందు జల్లి పొలంలో కలియ దున్నడం వలన ఎరువులు , పురుగు మందులు వాడకం బాగా తగ్గుతుందని, భూమి లో సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వై. యం. గణేష్, యం.నాగేశ్వరరావు, డివిజనల్ ఏంకర్ చంద్ర, యం.చినబాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్ర పథకాల అమలు గురించి ప్రజలకు తెలపాలి

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 29,ప్రభాత వార్త** : అంతర్వేది పరిసర ప్రాంత ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ 17.83 కోట్లు నిధుల సహకారంతోనే త్రాగునీరు ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస నగేష్, నియోజకవర్గ కో- కన్వీనర్ చంపాటి శివరామకృష్ణంరాజు అన్నారు. ఈ పథకాన్ని ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు రాష్ట్ర పథకంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.ఈ పథకం శంకుస్థాపన సభలో వేదిక మీదకి ప్రభుత్వ పరంగా ప్రజాప్రతినిధులను మాత్రమే ఆహ్వానించవలసి ఉన్న స్థానిక వైసీపీ నాయకులను వేది మీదకి పిలిచి వైసిపి సభగా నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే జరుగుతున్నాయని అన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోతురాజు సురేష్, కటిక రెడ్డి శ్రీనివాసరావు,ఆచంట సుబ్బారావు, నంద్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు రగ్బీ పోటీలు

**పిఠాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో రెండు రోజులపాటు రగ్బీ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు శనివారం రబీ జిల్లా టీం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ జూనియర్ బాయ్స్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లా రగ్బీ టీం ఈనెల 30 నుండి మే 1 వ తేదీ వరకు కర్నూల్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ టీం పాల్గొంటుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా రగ్బీ కోచ్ పి లక్ష్మణరావు అభినందించారు. తూర్పు గోదావరి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కే పద్మనాభం జిల్లా రగ్బీ అసోసియేషన్ సీఈఓ కె నాగలింగేశ్వరరావు ఉపాధ్యక్షులు కేతవరపు కృష్ణ కోశాధికారి బి.నవీన్ రగ్బీ సభ్యులు బి. సాయి పాల్గొన్నారు.

## ఆలయ సేవకురాలికి సత్కారం చేసిన ఎన్‌జేపి సభ్యులు



**అమలాపురం టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్ జే పి పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం నందు గల శ్రీక్షేత్ర- సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ సేవకురాలు బి. అమ్మాజీకి సత్కారం. ఈమె దేవాలయానికి చేస్తున్న సేవలకు అభినందిస్తూ సభ్యులచే చిరు సత్కారము చేయడమైనది, దేవాలయమునకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం, భక్తిశ్రద్ధలతో హిందూ సంప్రదాయాన్ని గౌరవిస్తూ, ఆమె చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులుగున్నేపల్లి భీమశంకర్, కందాళ సూర్యనారాయణ, గిడ్ల సురేష్, జనసేన నాయకులు-డి. ఎస్. ఎన్. కుమార్, కొమోజు ప్రవీణ్ కుమార్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సివి రామన్ ఫేర్వెల్ బ్లాస్ట్



**అమలాపురం, ఏప్రిల్29 ,ప్రభాతవార్త :** సర్ సివి రామన్ స్కూల్ ఫేర్వెల్ బ్లాస్ట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి విశ్వరూప్ సతీమణి పినిపే బేబీ మీనాక్షి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ మహిళా ధ్యక్షురాలు కొల్లాటి దుర్గాబాయి, నాయకులు సుధా గణపతి,ల వకుశ సుబ్రహ్మణ్యం, పేరి లక్ష్మీనరసింహం, అనేక మంది ప్రముఖులు పాల్గొని విధ్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా చేసిన పలు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ప్రదర్శన లిచ్చిన విద్యార్థులను ఆశీర్వదించి వారికి అభినందనలు తెలిపారు. విధ్యార్థులను, స్కూలు యాజమాన్యం చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలను ప్రశంసించి ఈ స్కూలు యొక్క అభివృద్ధికి పాటుపడుతున్న స్కూల్ డైరెక్టర్స్ వారిని అభినందించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులను అలరించాయి. స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ పెద్దిరాజు, రవణం సత్య కుమార్, హెచ్ఎం పి వి ఎస్ ఎన్, ఎల్లమెల్లి రమేష్, మొరం ప్రకాశ రావు పాల్గొన్నారు.

## చలో విశాఖ.. టిఎన్ టియు సి పోస్టర్ విడుదల



**అమలాపురం టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర టిఎన్టి యు సి కమిటి నిర్వహిస్తున్న. చలో విశాఖ కార్యక్రమంలో భాగంగా.. అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీశ్ మాధుర్ బాలయోగి ఆధ్వర్యంలో..రాష్ట్ర టిఎన్ టి యు సి ఉపాధ్యక్షులు.జోనల్ 2.ఇంచార్జి.. సబ్బతి ఫణిశ్వరరావు అధ్యక్షతన వాల్ పోస్టర్లు విడుదల కార్యక్రమంలి జరిగింది. ఈకార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ కమిటీ టిఎన్ టి యు సి అధికార ప్రతినిధి కాశిన జయనాథ్ . అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం, ,టిఎన్ టి యు సి అధ్యక్షులు వలవల శివ రావు, కార్యవర్గం, పట్నాల రమణ, చిట్టిమేను దత్తు. గుండుమొగుల పెద్దకాపు, కోసూరి చిదంబరాచారి, జంపన సుమన్ వర్మ, మద్దేల సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

**కాట్రేనికోన ఏప్రిల్29(ప్రభాతవార్త) :** ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని శ్రీ నవ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర యూనియన్ కు విన్నవించుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ప్రతినిధులు కాట్రేనికోన ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు డీవీ సత్యనారాయణకు ఈ మేరకు వినతిపత్రం అందజేసారు. ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ కు పరికరాల కొనుగోలుకు సబ్సిడీపై రూ.2 లక్షల రుణ సదు పాయం కల్పించాలని, మూడేళ్ళ క్రితం నిలిపి వేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు రూ.10 లక్షలు పరిహారం అందజేయాలని, ప్రతి మండలంలో ఎలక్ట్రికల్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేసి ఉపాది అవకాశములు కల్పించాలని, ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమవేశంలో అధ్యక్షులు సంసాని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్రి శ్రీనివాసవర్మ, కార్యదర్శి కాగిత సత్తిబాబు, సంయుక్త కార్యదర్శి దొమ్మేటి నాగేశ్వరరావు, కోశాధికారి వనచర్ల రవికుమార్, సలహాదారు పాలెపు సత్యం సభ్యులు పాల్గొన్నారు.



# అకాల వర్షం వల్ల రైతన్నల్లో భయం భయం



**ఆలమూరు ఏప్రిల్ 29,(ప్రభాత వార్త )**అకాల వర్షం రైతన్నలను నిలువెత్తున ముంచింది.ఈ రబీ సీజన్‌కి మండల కేంద్రమైన ఆలమూరు మండల స్థాయిలో 9,583 ఎకరాల్లో రైతన్నలు వరిసాగు చేపట్టారు.అయితే ప్రస్తుతం వరి కోత, కుప్పనూర్పిడిలు, పనల దశలో ఉంది. మరో ఏడు రోజుల వ్యవధిలో కోతలు పూర్తయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షమే కురిసింది. ధాన్యం రాశులు, పనలపై ఉన్న వరిని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు,పరుగులు పెట్టారు. ఒకమోస్తరు నుంచి భారీ వర్షం కురవటంతో చేతికొచ్చే దశలో ఉన్న పంట వర్షానికి తడిచిపోయిందని రైతులు వాపోతున్నారు.వాతావరణ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని రైతులు యంత్రాల ద్వారా కోత కోసినా ప్రయోజనం లేకపోయింది. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అధికశాతం రైతులు పొలాల్లోనే రాశులుగా పోసి ఉంచారు.ఊహించని విధంగా వర్షం కురవటంతో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ఈ మేరకు శనివారం సాయంత్రం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ లావణ్య మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ పొలంలో ఉన్న రైతన్నల వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ అకాల వర్షం వల్ల జరిగిన నష్టం గురించి రైతన్నలు అధైర్య పడవద్దని నివేదిక సేకరించి ప్రభుత్వం దృష్టికి పంపిస్తామని, వర్షం వల్ల ధాన్యం తడిసిపోయింది ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధరలు తగ్గిస్తారేమో అనే అపోహాలు పడవద్దని, రాబోయే మూడు రోజుల్లో కూడా అధిక వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నాయని రైతులు తగు జాగ్రత్తలు వహిస్తూ వర్షాలు తగ్గేవరకు పంట కోతలు నిలిపివేయాలని, ఇప్పటివరకు సేకరించిన ధాన్యాన్ని పల్లపు ప్రాంతాల నుండి మెరక ప్రాంతాలకు తరలించి టార్పాలిన్లు కప్పాలని సూచించారు. ఇన్నాళ్లు కష్టపడి పండించు కున్న ధాన్యాన్ని హఠాత్తుగా కురుస్తున్న వర్షం వల్ల ఎక్కడ దాచాలో తెలియక సతమతమవుతున్నామని పలువురు రైతులు తెలియజేశారు.

## నన్నయలో డిప్లమా ఇన్ కూచిపూడి కోర్సు ప్రారంభం



**రాజానగరం ఏప్రిల్ 29 (ప్రభాత వార్త) :** అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ కూచిపూడి పార్ట్ టైం కోర్సును ప్రారంభించారు. శనివారం యూనివర్సిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో డిప్లమా ఇన్ కూచిపూడి కోర్స్ ప్రారంభోత్సవం మరియు అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ బ్రోచర్ నావిష్కరించి కోర్సును ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కూచిపూడి డాన్స్ కోర్సును ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఈ కోర్సు ద్వారా ప్రతిభావంతులైన కళాకారులను సమాజానికి అందించాలన్నారు. ఈసీ మెంబర్ ఆచార్య కే రమేష్ మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో చాలా కాలం నుండి డాన్స్ కోర్సును ప్రారంభించేందుకు ప్రయత్నించామని నేటికి కార్యరూపం దాల్చిందని అన్నారు.డాన్స్ కోర్స్ కోఆర్డినేటర్, డా. కె. శ్రీరాజరాజేశ్వరి దేవి, కోర్సు వివరాలను తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి జ్యోతిర్మయి,ప్రిన్సిపాల్ డా. పి వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ ఇంజినీర్ డా. కె. నూకరత్నం, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్రనిర్మాణంసంతృప్తినిచ్చింది

### ప్రొడ్యూసర్ బుజ్జి గ్రామాల్లో భారీ సన్మానాలు



**శంకవరం ఏప్రిల్29,ప్రభాత వార్త :** చలన చిత్రంలో నటించాలని ఆసక్తి ఉన్న నూతన కళాకారులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ఆర్ఆర్ సినిమా చిత్రీకరించడం జరిగిందని నిర్మాత కోటిపల్లి బుజ్జి పేర్కొన్నారు శంకవరం మండలంలోని కత్తిపూడి లో శనివారం ఆయన మాట్లాడుతూ సినిమా రంగం అంటే తనకు ఆసక్తి ఎక్కువ అని చిన్నప్పుడు నుండి చలన చిత్రాల్లో నటించాలని ఎన్నో ప్రయత్నాలు చేశానని అవి సఫలం కాలేదని నాలాగే అసక్తి ఉన్న కళాకారులను టెక్నీషియన్లను ప్రోత్సహించాలని ఈ రంగంలోకి వచ్చాను అన్నారు .సాధారణ కుటుంబంలో పుట్టి వెండితెర పైకి రావాలని పట్టుదలతో వెన్నెలొచ్చి గోదారమ్మ పాటతో షార్ట్ ఫిలిం చేపట్టి అందరి మన్ననలు పొందామని అదే స్ఫూర్తితో. సుమారు 2 ఏళ్లపాటు కష్టపడి గ్రామీణ ప్రాంతాల లో ఈ చిత్రం చిత్రీకరించామన్నారు ఓం శ్రీ సత్య దేవా ఫిలిమ్స్ బ్యానర్ పై ఆర్ ఆర్ (రెస్పాన్సిబుల్ మెన్ రెస్పాన్సిబుల్ ఉమెన్) పేరుతో చిత్రీకరించిన ఈ చిత్రం జిల్లాలోని థియేటర్లో విజయవంతంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాలు ప్రజల కోరిక మేరకు మే రెండు మూడు నాలుగు తేదీల్లో కత్తిపూడి సత్యనారాయణ థియేటర్లో ప్రదర్శించనున్నమన్నారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి ల 16వ ఉభయగోదావరి జిల్లా నాటక పోటీల లో భాగంగా కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం చేయనున్నారని తెలిపారు. జిల్లాలోని పలు గ్రామాల్లో తనపై అభిమానంతో చేసిన సన్మాన కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని చ్చాయి అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వి ఎస్ వి వి మణికంఠ మొగిలి శివ కథానాయక దివ్య రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టబ్బాయి సేవలు మరువలేనివి : మంత్రి విశ్వరూప్



**అమలాపురం,ఏప్రిల్29,ప్రభాతవార్త :** మాజీ శాసనసభ్యులు, దివంగత కుడుపూడి చిట్టబ్బాయి అందించిన సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. చిట్టిబ్బాయి ద్వితీయ వర్ధంతి అమలాపురం లో శనివారం హైస్కూల్ సెంటర్లో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఎంఎల్ఏ గా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారని,కుల మతాల కతీతంగా ఎన్నో సేవలందించారని కొనియాడారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలకు పార్టీ లో చెరగని ముద్ర అని మంత్రి అన్నారు. మంత్రి తో పాటువైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు చిట్టబ్బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు,బొమ్మి ఇజ్రాయిల్, కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్య శైలజ, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి ,నాయకులుచెల్లుబోయిన శ్రీనివాసరావు,సంసాని బులినాని ,మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి భరత్ భూషణ్, సుదా గణపతి,గెడ్డం సంపదరావు, సుంకర సుద ,కుడుపూడి బాబు,ఈతకోట శ్రావణ్, జున్నూరి వెంకటేశ్వరరావు, కాశి మునీకుమారి,షేక్ అబ్దుల్ ఖాదర్, నాగారపు వెంకటేశ్వరరావు, కుడుపూడి త్రినాథ్,కొల్లాటి దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

## అధికారం లేనప్పుడే చంద్రబాబు కి మైనారిటీల గుర్తు : ఖాధర్



**అమలాపురం,ఏప్రిల్29,ప్రభాతవార్త :** అయ్యా చంద్రబాబు తమరు ఎవర్ని పొగుడుతున్నారో మీకు అర్థమవుతుందా గతంలో మీరే నరేంద్ర మోడీని అనేక రకాలుగా తిట్టి ఇప్పుడు అదే మోదీ పరిపాలన చాలా భేష్ అని,నేను ఎంతో గర్వపడుతున్నానని పొగడ్తలతో ముంచెత్తుతున్నారని, వైఎస్సార్ సీపీ నేత,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాధర్ ఆక్షేపించారు.ఊసరి వెల్లి మిమ్మల్ని చూసి సిగ్గుపడేలా మీరు యూటర్న్ తీసుకుంటూ అందరిని ముంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఏ ఒక్క మాట మీద కూడా తమరు నిలబడరని, గతంలో కూడా మైనారిటీలకు ఎన్నో హామీలు ఇచ్చిఅధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితిని గుర్తు చేశారు.మా మైనారిటీ సోదరులు మీ బహిరంగ సభలో ప్లే కార్డులు ప్రదర్శించినప్పుడు వాళ్ళ మీద దేశద్రోహం కేసులు నమోదు చేసి చిత్రహింసలు పెట్టిన సందర్భాలు మరిచిపోలేదన్నారు.గత మీ పరిపాలనలో మైనారిటీ మినిస్ట్రీ లేని సందర్భం కళ్లారా చూసా మన్నారు.చంద్రబాబుకి అధికారం కోల్పోయినప్పుడు మాత్రమే మైనార్టీలు గుర్తుకొస్తారనీ అధికారంలోకి వచ్చాక అందర్నీ మర్చిపోతారని ఇది గత 14 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చూసిన అనుభవమన్నారు.తెలుగుదేశంలో ఉన్న మైనార్టీ సోదరులందరూ కూడా ఇప్పటికైనా అర్థం చేసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడూ చూడలేదని భవిష్యత్తులో చూడలేము కూడా అని ఆయన అన్నారు. మైనారిటీలు అందరూ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని మనసా వాచా కోరుకుంటున్నానని మనకు ఏ ప్రభుత్వం అయితే మంచి చేస్తుందో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి జగన్మోహన్ రెడ్డి ని మరలా తిరిగి సీఎం చేసుకునే విధంగా అన్ని విధాలా ప్రయత్నాలు చేయాలని ఖాధర్ విన్నవించారు.



## భారీ గాలులకు కుప్పకూలిన మేకలములు

**ఆలమూరు ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** శనివారం అకస్మాత్తుగా వచ్చిన భారీ గాలులకు రామాలయంలో గల ధ్వజస్తంభం పైన ఏర్పాటుచేసిన మేకలములు కుప్ప కూలిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో జరిగింది. చిలకలపాడు కాలనీలో యూపీపి పాఠశాల వద్ద గల పూర్వపు రామాలయంలో భక్తులు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పైన గల మేకలములు శనివారం సాయంత్రం వీచిన భారీ గాలులకు ఒక్కసారిగా భారీ శబ్దాలతో కుప్పకూలింది దీంతో స్థానికంగా గల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రామాలయంలో పాత ధ్వజ స్థంభం స్థానంలో 10 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పైభాగం విరిగింది.

## దొంగలను పట్టుకున్న పోలీసులకు ఎస్.పి ప్రసంశాపత్రాలు



**గండేపల్లి ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):** జిల్లా వ్యాప్తంగా పలు దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు దొంగలను పట్టుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడంపై పోలీసులను కాకినాడ జిల్లా ఎస్.పి సతీష్ కుమార్ ప్రశంసించి ప్రసంశాపత్రాలు ఇచ్చి అభినందించారు. దొంగలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జగ్గంపేట సిఐ బి. సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్, గండేపల్లి హెడ్ కానిస్టేబుల్ జిఎస్.ఎన్ మూర్తి (బైసన్ ), కానిస్టేబుల్ జె.కాశీ విశ్వనాధం, జె వీరబాబును అభినందించినారు.

## రాష్ట్ర హెూమియోపతి ఫిజీషియన్స్ జాయింట్ సెక్రటరీగా డాక్టర్ చంద్రశేఖర రావు ఎన్నిక



**శంఖవరం ఏప్రిల్ 29,ప్రభాత వార్త :** భారతదేశంలోని గొప్ప ఇన్‌స్టిట్యూట్‌లలో ఒకటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతిక్ ఫిజీషియన్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ లో ఇటీవల జరిగిన సంస్థ రాష్ట్ర ఎన్నికలలో డాక్టర్ పి.చంద్రశేఖర రావు ఆంధ్ర రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలవ్యవధిలో తన ఆధీనంలో ఉన్న విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వ్యవహారాల విషయం లో కార్యసాధన చేయాలన్నారు. ఇప్పటి వరకు విశాఖ జిల్లా శాఖ నకు అధ్యక్షుడు గా వ్యవహరించి ఆంధ్రరాష్ట్ర వైద్య విజ్ఞాన సదస్సును గొప్పగా నిర్వహించారు, ఆయన పదవీకాలం లో తగరపువలస, నెల్లిమర్ల, కొత్తవలస, మినుములూరు, పాడేరు మొదలగు ప్రాంతాలలో మొత్తంగా ఇరవై ఉచిత హెూమియో శిబిరాల ద్వారా రోగులకు వైద్య సేవలను అందించారు. ప్రతి రెండు నెలలకు సంస్థ నందలి హెూమియో వైద్యులకు నిరంతర వైద్య విజ్ఞాన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారని డాక్టర్ పి.చంద్రశేఖరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నిక పట్ల రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది అభినందించారు.

## వినాయకునికి రూ.50,111లు కానుక

**అయినవిల్లి, ఏప్రిల్ 29 ( ప్రభాత వార్త ) :** హైదారాబాద్‌కు చెందిన ముదపాక పవన్ కుమార్ కుటుంబ సమేతముగా శనివారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి రూ.50,111లు కానుకగా సమర్పించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. కానుక సమర్పించిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి స్వామి వారి చిత్రపటంను అందజేసారు.

## నిర్లక్ష్యానికి నిలువుటేద్దాం విద్యుత్ శాఖ అధికారులు

**కొత్తపేట ఏప్రిల్ 29 (ప్రభాత వార్త) :** కొత్తపేట మండలంకొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట మండలం ఆవిడి గ్రామపంచాయతీ పరిధిలో గల చప్పిడివారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ రోడ్డు నుండి చప్పిడి వారి పాలెం వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు చెంతన ఒక విద్యుత్ ఇనుప స్తంభం నెలకు ఒరిగి పడిపోయే అవకాశం ఉన్న చూసి చూడనట్లు ఉన్నారు అని అధికారులపై గ్రామస్తులు ఆరోపణ ఇస్తున్నారు అయితే ఈ మార్గం గుండా నిత్యం విద్యార్థిని విద్యార్థులే వెళ్లేందుకు కొన్ని గ్రామాలు రహదారి గుండా వెళ్లడం జరుగుతుంది ఏప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందా అని భయాం దోళనకు గురవుతున్నమని ప్రజలు అంటున్నారు అయినా విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు చెప్పడం జరిగింది ప్రమాదం ముం చుకు రాకముందే తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

## తాగునీటి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం ఏప్రిల్ 29,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం తాగునీటి అవసరాలను తీర్చే 55 ఎకరాల చెరువులను శనివారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిశీలించారు. పిల్లంక - బ్రహ్మపురి ఫ్రెంచ్ కెనాల్ నుంచి వస్తున్న నీరు 55 ఎకరాల చెరువులో నిండుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆ దిశగా కాకినాడ జిల్లా కలెక్టర్ తో సమస్య గూర్చి అనేక సార్లు విన్నవించామన్నారు. అంతే కాకుండా దవిలేశ్వరం ఇరిగేషన్ అధికారులు ను సైతం వారి కార్యాలయం లో కలసి ప్రత్యేక నీటి వంతు ఇవ్వాలని కోరినట్లు దానికి వారు పూర్తి గా సహకరించారన్నారు. అన్ని ప్రయత్నాలు ఫలించడం తో నీరు వస్తుందన్నారు. ప్రజలు నీటిని పొదుపు గా వాడాలని విజ్ఞప్తి చేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



వేసవిలో డీహైడ్రేషన్ అని టీ, కాఫీలకు వీలైనంత దూరంగా ఉండమంటారు. టీ తాగనిదే పని ముందుకెళ్లదు కొందరికి! మరి అలాంటి వాళ్ల పరిస్థితేంటి? వీటిని ప్రయత్నిస్తే సరి !

# వేసవిలో తాగే టీ

**హైబిస్కస్ టీ..** వేడి తాపం నుంచి రక్షించడంలో ఈ టీ ముందుంటుంది. రక్తపోటును తగ్గిస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరాన్ని శుద్ధి చేయడంతోపాటు నెలసరి సమయంలో నొప్పినీ, ఆందోళననీ దూరం చేస్తాయి.

**రోజ్ టీ..** ఎ,సి విటమిన్లు, పాలీఫినాల్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలంగా ఉంటాయి. త్వరిత శక్తినిస్తుంది. రోగనిరోధకతనీ పెంచుతుంది. నరాలను శాంతపరిచి ఒత్తిడి, ఆందోళనలనూ దూరం చేస్తుంది వేడిగా కంటే చల్లగా రుచి ఇంకా బాగుంటుంది.

**గ్రీన్ టీ..** బరువును అదుపులో ఉంచడంలోనూ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలోనూ సాయపడుతుంది. దీనిలోని గుణాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. తక్కువ మోతాదులో ఉండే కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. యాంటీ ఏజెంగ్‌గా కూడా పనిచేసుత ంది. ఇ.బి12 విటమిన్లు చర్మ ఆరోగ్యానికి సాయపడతాయి. చల్లగా, వేడిగా ఎలా తీసుకున్నా మంచిదే!

**తులసి టీ..** రోగనిరోధకతను పెంచే గుణాలు దీనలో ఎక్కువ. ఇన్ఫెక్షన్ల బారి నుంచీ రక్షిస్తుంది. అయితే పుదీనా, రోజ్ నిమ్మ వంటి వాటితో కలిపి తీసుకుంటే శరీరంలో వేడిని తగ్గించడంలో సాయపడుతుంది. త్వరితగతిన శక్తినిస్తనే ఒత్తిడినీ దూరం చేస్తుంది. దీనిలో జీర్ణప్రక్రియను వేగవంతం చేసే గుణాలూ ఎక్కువే. ❑

# తల్లిపాలని శాస్త్రీయంగా భద్రపరిచి..

**అమ్మపాలు.. అమృతం ఒకటే అంటారు! కానీ అవి అందకే ఏటా మృత్యువాత పడుతున్న పిల్లలెందరో! వారికి తల్లిపాలను అందించి చిరంజీవులను చేసే బాధ్యతను తలకెత్తుకున్నారు రూపా సెల్వనాయకి. ఇందుకోసం ఉద్యోగాన్నే వదులుకున్న ఆమెతో అని చెప్పారు రూప ఆమె గుర్చి తెలుసుకుందాం..**

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవ్వాలని చిన్నప్పటి నుంచే నాకు కోరిక అనుకున్నట్టుగానే ఐటి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. మాది తమిళనాడులోని తిరుప్పూరు. పెళ్లయ్యాక కోయంబత్తూరులో స్థిరపడ్డాం. మాకో పాప. పాపకు స్తన్యమిస్తున్న సమయం లోనే ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న శిశువులు తల్లిపాలు చాలక మృత్యువుతో పోరాడుతున్నారని తెలిసింది. మా పాపకు పట్టగా ఇంకా చాలా పాలు మిగిలిపోయేవి. వాటిని ఆ పసి వాళ్లకి ఇవ్వాలనుకున్నా. అప్పట్లో ఈ పాలను దాచిపెట్టే బ్యాంకులు చాలా తక్కువ. అవి ఉన్న చోటుకే వెళ్లి తల్లులు పాలివ్వాలి. ఇంటి నుంచి పంపడానిక వీలయ్యేది కాదు. అంత శ్రమ ఎవరు పడతారు? అందుకే కోయంబత్తూరులోని మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి పెద్దల్ని సంప్రదించా. వాళ్లకీ ఈ పాల సేకరణ పెద్ద సవాలే అయింది. దీనికో పరిష్కారం చూపాలనుకున్నా. పరిశోధన చేస్తే.. డీప్ ఫ్రీజర్‌లో కొన్ని నెలల వరకూ పాలు పాడుకావని తెలిసి దాచడం మొదలుపెట్టా. ప్రతీ వారం 4,5 లీటర్ల పాలని పంపింగ్ చేసి బ్యాంకులకు పంపేదాన్ని. కానీ అవేమూలకీ సరిపోవని అక్కడ అమ్మపాల కోసం ఆరాట పడుతున్న వందల మంది నవజాత శిశువుల్ని చూశాకే అర్థమైంది.



రూప

**బిడ్డతో ప్రయాణాలు...** నా స్నేహితులు, బంధువుల సాయంతో తల్లి పాలను సేకరించడం మొదలుపెట్టా. ప్రతీవారం 300కి.మీ దాకా తిరిగి.. పాలని ప్రత్యేక బాక్సుల్లో తెచ్చేదాన్ని. అప్పుడు మాపాప వయసు 5 నెలలు. ఇలా రెండేళ్లు చేశా. పాల సేకరణ, సరఫరా చట్టబద్ధంగా ఉండాలంటే ఓ సంస్థను పెట్టాలని కొందరు సూచించారు. అలా ఉద్యోగం చేస్తేనే 2019లో 'అమృతం బ్రెస్ట్‌మిల్క్' స్వచ్ఛంద సంస్థను స్థాపించా. కోయంబత్తూరుతో పాటు మరో మూడు జిల్లాల్లో సేవలు మొదలుపెట్టా. చాలామంది ముందుకొచ్చారు. మెల్లగా వాలంటీర్లూ పెరిగారు. విద్యార్థులు, ఉద్యోగినులూ సేవలందించేందుకు సిద్ధమయ్యారు. ఆసక్తి ఉన్న తల్లులకు.. తల్లిపాలని ఫ్రిజ్‌లో శాస్త్రీయంగా ఎలా భద్రపరచాలో అవగాహన కల్పించాం. ఈ అమ్మపాల దానం గురించి ఆనోటా ఈనోటా అందరికీ తెలిసింది. సోషల్ మీడియానూ వేదికగా మార్చుకున్నా. దాంతో తమిళనాడు వ్యాప్తంగా మా సేవల గురించి ప్రచారమైంది. ఎందరో తల్లులు మంచి మనసుతో దాతలుగా ముందుకొచ్చారు. ఇప్పుడు మా సంస్థలో 6వేల మంది కొత్త తల్లులు ప్రతీ నెలా పాలని భద్రపరిచి వాలంటీర్లకు అందిస్తున్నారు. తమిళనాడులోని 38 జిల్లాల్లో మా వాలంటీర్లు, 48 వాట్సాప్ గ్రూపుల్లో సభ్యుతలుగా ఉన్నారు. వారిచ్చే పాలను 28 ప్రభుత్వ తల్లిపాల బ్యాంకులకు అందిస్తున్నాం. అక్కడ ల్యాబ్‌లో క్షుణ్ణంగా పరీక్షించాకే నవజాత శిశువులకు ఇస్తారు.



**పిల్లలందరినీ కాపాడొచ్చు..** ప్రస్తుతం మా సంస్థలోని ప్రతి తల్లీ నెలనెలా 200 నుంచి 400 మి.లీ పాలని దానంగా ఇస్తోంది. అలా 2021లో 1,114 లీటర్లు, 2022లో 2,147 లీటర్ల పాలను ఇచ్చారు. నవజాత శిశువుల అవసరాల కోసం 24 గంటలూ ఈ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి.. ఓ పక్క మా పాప బాగోగులూ చూడాలి. అందుకే గతేడాది ఉద్యోగానికి రాజీనామా చేశా. మావారు అండగా లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. కొంతమంది నిపుణులూ మాతో కలిసి పనిచేస్తున్నారు. వీళ్ల తల్లుల సందేహాలకు శాస్త్రీయంగా అవగాహన కలిగిస్తుంటారు.

**రికార్డు దాతలు...** 'హైపర్ లాక్టేషన్' అంటే ఎక్కువ పాలు రావడం. వీరికి అవగాహన కలిగిస్తున్నాం. దాంతో చాలామంది తమ పాలను దానం చేసి రికార్డులు బద్దలు కొడుతున్నారు. కోయంబత్తూరులోని కనియూరు గ్రామానికి చెందిన సింధు మౌనిక 42 లీటర్ల పాలని దానం చేసి పలు రికార్డ్స్‌లో స్థానం పొందింది. మరో అమ్మ శ్రీవిద్య ఏకంగా 106 లీటర్లని దానం చేసి ఆ రికార్డును బద్దలుకొట్టింది. వీరంతా మరెంతోమంది తల్లులు పాలను దానం చేయడానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అమ్మపాలు లేక ఏ పసిబిడ్డా తల్లడిల్లకూడదన్నది నా ఆశయం. ❑

# సమయం విలువ చెప్తున్నారా !

పిల్లలు ఆటలు ఆడినా, ఫోను చూసినా, సినిమాలు చూస్తున్నా అసలు సమయం తెలియకుండా గడిపేస్తారు. చదివేందుకు ఇతర వ్యాపాకాలను సమయం లేదని వాపోతారు. అలా కాకుండా వారికి సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో నేర్పుదామా..



- హోంవర్కులు, చదువు.. ఏపని చేస్తున్నా డెడ్‌లైన్ పెట్టండి. ఆ సమయంలోనగా పూర్తి చేసేలా ప్రోత్సహించండి. వీలైతే అలారం లాంటివి ఉపయోగిస్తే ఉత్సాహంగా పని ముగించేస్తారు. ప్రారంభంలో ఇబ్బంది పడినా పోనుపోనూ అలవాటుపడతారు.
- ముఖ్యంగా భోజన సమయంలో టివి, ఫోనుకు దూరంగా ఉంచండి. వాటి ముందు కూర్చొంటే ఎంత సేపైనా అలా చూస్తూనే ఉంటారు. స్క్రీన్లు చూస్తూ తినటం అలవాటు అయితే కంటి సమస్యలు కూడా వస్తాయి.
- రోజూ చేసే పనులకు ప్రణాళిక వేయండి. దానికనుగుణంగా ఒక పట్టిక సిద్ధం చేసుకొనేలా సాయం చేయండి. దాన్ని వారి బెడ్‌రూంలో అంటించండి. ఇలా చేస్తే పిల్లలకు టైం మేనేజ్‌మెంట్‌పై అవగాహన వస్తుంది.
- ఎప్పటి పని అప్పుడే పూర్తి చేయడం నేర్పించండి. అలా కాకుండా వాయిదా వేయడం మొదలు పెడితే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించండి.

అలాగే నిద్రావేళలు కూడా రోజూ ఒకేలా ఉండేలా చూస్తే సరి. ❑

**చెలీ చిట్కా**



**తుప్పు పట్టిన సూదిని సబ్బులో ఉంచితే తిరిగి బాగా పనిచేస్తుంది.** ❑

# ప్రభువు వద్దకు వస్తే చాలు..

**అంతర్వాణి**

'ఆయన **సహోదరులైనను** ఆయన యందు విశ్వాసముంచలేదు' (యోహాను 7:5), 'అందుకు యేసు-ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన యింటివారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను. అందువలన కొద్దిమంది రోగుల మీద చేతులుంచి వారిని స్వస్థ పరచుట తప్ప మరి ఏ అద్భుత మును ఆయన అక్కడ చేయజాలక పోయెను. ఆయన వారి అవిశ్వాస మునకు ఆశ్చర్యపడెను' (మార్కు 6:4,5). యేసుప్రభువు ముప్పైమూడు న్నర సంవత్సరాలు ఈ భూమ్మీద జీవించిన కాలంలో ఆయనపై అనేకులు విశ్వాసం ఉంచలేక పోయారు. అంతే కాదు మాటలతో ప్రభువు మనసును ఎంతగానో గాయపరిచారు. ఆయనను నిత్యం అవమానించారు. ప్రభువును యూదులు, పరిసయ్యులు దేవుడిగా అంగీకరించలేదు. ఆయన సొంత సహోదరులే ప్రభువును నమ్మలేక పోయారు. చివరికి ఆయన శిష్యులలో అనేకులు వెనుకకు తిరిగి మరె న్నడూ ఆయనను వెంబడించ లేక పోయారు.



'నా శరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గల వాడు, అంత్యదిన మున నేను వానిని లేపుదును' (యోహాను 6:54). ప్రభువు తన శరీరం నిజమైన ఆహారమని, తన రక్తం నిజమైన పానీయమని, తన శరీరం తిని, తన రక్తాన్ని తాగిన వారే నిత్య జీవం గలవారుగా అవుతారని ప్రభువు చెప్పినప్పుడు యూదులు నిజంగా ఆయన శరీరాన్ని తిని, ఆయన రక్తాన్ని తాగాలని భావించారు. అయితే ప్రభువు మనకోసం తాను మరణించ బోతున్నాడని, మన పాపాల కోసం తన రక్తాన్ని కార్చబోతున్నాడని అర్థం చేసుకోలేక పోయారు. ప్రభువు శరీరానికి సాదృశ్యమైన రొట్టెను, ఆయన రక్తానికి సాదృశ్యమైన ద్రాక్షారసాన్ని పుచ్చుకున్న వారు మాత్రమే నిత్యజీవాన్ని కలిగి ఉంటారని చెప్పిన ప్పుడు ఈ మర్మాలను అనేకులు గ్రహించలేకపోయారు. ప్రజలు తాము చూడని మోషేను, ఆయన దేవుడి ద్వారా ఇచ్చిన ధర్మ శాస్త్రాన్ని నమ్మారు కానీ, తమ కళ్లముందు నిజదేవుడిని గ్రహించలేకపోయారు. సుంకరులు, సమరయ్యులు, రోగాలతో స్వస్థతపొందిన వారు ప్రభువును విశ్వసించారు. జ్ఞానగల వారు, ధర్మశాస్త్రాన్ని బాగా తెలిసినవారు, యూదులు ప్రభువును నమ్మలేకపోయారు. ఏదిఏమైనా ప్రభువు ఎవరినీ బలవంతం పెట్టేవాడు కాదు. 'నాయొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను' (యోహాను 6:37). ఇష్టంతో ప్రభువు చెంతకు చేరేవారే ఆయన రాజ్యంలో నిత్యం ప్రభువును స్తుతించగలరు. ఆయనను సేవించేవారు ఎంతో ధన్యులు అని మాత్రం చెప్పగలను.

-పి.వాణిపుష్ప

# శిరోజాలకు ఆముదం

'ఆముదం తాగిన ముఖం' అంటూ ఆముదాన్ని తేలిక చేసి మాట్లాడతాం! కానీ శిరోజాల సమస్యలకు ఆముదం చక్కని పరిష్కారం చూపుతుంది. జుట్టు రాలడం, చుండ్రు లాంటి ఇబ్బందులను ఆముదంతో తొలగించుకోవచ్చు.



**జుట్టు రాలడం :** ఒత్తు పొడవులను బట్టి వెంట్రుకలకు సరిపడేటంత ఆముదం తీసుకుని, రెండు నుంచి మూడు చెంచాల అల్లం రసం కలిపి వెంట్రుకల కుదుళ్లకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే వెంట్రుకలు రాలిపోయే సమస్య తగ్గుతుంది.

**చుండ్రు :** సరి పడా ఆముదం, రెండు టీ స్పూన్ల కలబంద గుజ్జు, మూడు చుక్కల టీ ట్రీ ఆయిల్ తీసుకోవాలి. ఆముదంలో కలబంద గుజ్జు కలిపి, చివరగా టీ ట్రీ ఆయిల్ వేసి అన్నీ కలిసేలా గిలక్కొట్టాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా వారానికి మూడు సార్లు చేస్తే చుండ్రు కనిపించదు.

**కురులు ఒత్తుగా..** సరిపడా ఆముదం బాదం నూనెలను సమపాళ్ల లో తీసుకుని కల పాలి. ఒక పెద్ద గిన్నెలో నీళ్ల మరిగిం చి, ఆ నీళ్లలో ఆముదం కలిపిన గిన్నెను ఉంచాలి. గిన్నె వేడిగా మారిన తర్వాత తీసి, మూడు చుక్కల రోజ్‌మేరీ ఆయిల్ కలిపి కుదుళ్లకు, వెంట్రుకలకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి మూడు సార్లు చేస్తే వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయి. ❑

# పచ్చిమామిడి రుచులు



మామిడికాయ పేరు వింటుంటేనే ఆ పుల్లదనం గుర్తొచ్చి నోట్లో నీళ్లూరుతున్నాయి కదూ.. దీంతో శాకాహార మాంసాహార వంటలు ఏవి వండినా రుచి అదిరిపోవాల్సిందే. ఇంకెందుకాలస్యం మీరూ ప్రయత్నించండి మరి.

## పులిహోర..

**కావాల్సినవి :** పొడిపొడిగా ఉడికించిన అన్నం-అరకేజీ, మధ్యస్థంగా ఉండే మామిడికాయలు-రెండు, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-రెండు రెమ్మలు, ఉప్పు-తగినంత, నిలువుగా చీల్చిన పచ్చిమిర్చి-పది, పసుపు-టీస్పూన్, వేరుసెనగపప్పు-మూడు టేబుల్ స్పూన్లు, సెనగపప్పు-రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు, జీలకర్ర-టీస్పూన్ చొప్పున.



**తయారీ :** మామిడికాయలను కడిగి చెక్కు తీసి సన్నగా తురిమి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె వేడిచేసి వేరుసెనగపప్పు వేసి దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇష్టమైతే జీడిపప్పు కూడా వేసుకోవచ్చు. ఈ నూనెలోనే జీలకర్ర, ఆవాలు, పచ్చిమిర్చి కరివేపాకు, ఇంగువ వేయాలి. దీంట్లోనే మామిడి తురుము పసుపు వేసి బాగా కలపాలి. ఐదు నిమిషాలపాటు వేయించిన తర్వాత రుచికి సరిపడా ఉప్పు వేయాలి. మామిడి తురుమును పచ్చివాసన పోయేంత వరకు తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అన్నం వేసి జాగ్రత్తగా కలపాలి.

## మామిడి చికెన్ ఫ్రై ....

**కావాల్సినవి :** చికెన్-అరకేజీ, మామిడికాయ-ఒకటి, వేయించిన జీడిపప్పు-గుప్పెడు, పేస్టు చేసిన ఉల్లిపాయలు-రెండు, నిలువుగా చీల్చిన పిచ్చిమర్చి-మూడు, కరివేపాకు-రెండు రెమ్మలు, అల్లం వెల్లుల్లి పేస్టు, కారం-రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, ఉప్పు- తగినంత, పసుపు- టీస్పూన్, ధనియాల పొడి, గరం మసాలా- టీస్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు-కొద్దిగా.



**తయారీ :** మామిడికాయను చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. చికెన్‌ను శుభ్రంగా కడిగి పసుపు, అల్లంవెల్లుల్లి పేస్టు, కొద్దిగా ఉప్పు, కారం వేసి చిన్న మంట మీద మగ్గించాలి. చికెన్‌లోని నీళ్లు పూర్తిగా ఇగిరిపోయేంత వరకు మధ్యమధ్యలో కదుపుతూ ఉండాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, కరివేపాకు, ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వేయించాలి. దీంట్లో పసుపు, ధనియాలు, గరంమసాలాపొడి, కారం, ఉప్పు వేసి గ్లాసు నీళ్లు పోసి బాగా కలపాలి. తర్వాత మామిడికాయ ముక్కలు వేసి ఉడికించాలి అవసరమైతే కొంచెం నీళ్లు పోయాలి. ఇప్పుడు కొత్తిమీర తరుగు, మగ్గబెట్టిన చికెన్ వేసి తక్కువ మట మీద పావుగంటపాటు ఉడికించాలి. ఇలా చేస్తే మసాలా ముక్కలకు బాగా పడుతుంది. ఉప్పు సరిచూసుకుని వేయించిన జీడిపప్పు కలిపి ఫ్రై దగ్గర పడిన తర్వాత దించేయాలి. చివరగా కొద్దిగా ధనియాల పొడి, కొత్తిమీర తరుగు పైన చల్లి మూతపెట్టి తిరిగి ఐదు నిమిషాలపాటు మగ్గించాలి.

## మామిడికాయ పచ్చిపులుసు



**కావాల్సినవి :** మామిడికాయ -ఒకటి, తరిగిన ఉల్లిపాయ-ఒకటి, బెల్లం తరుము-కొద్దిఆ, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, ఇంగువ-చిటికెడు, ఎండుమిర్చి-రెండు, ఉప్పు, కారం-తగినంత, పసుపు-చిటికెడు, కొత్తిమీర తరుగు-కొద్దిగా, కరివేపాకు-రెండు రెమ్మలు, ఆవాలు, జీలకర్ర-టీస్పూన్.

**తయారీ :** ఎండుమిర్చి, వెల్లుల్లిని దంచి పక్కన పెట్టుకోవాలి. మామిడికాయను చెక్కు తీసి ఉడికించి గుజ్జులా చేసుకోవాలి. దీంట్లో కొన్ని నీళ్లుపోయాలి. ఇందులోనే పచ్చిఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు, సరిపడా ఉప్పు, వెల్లుల్లి ఎండుమిర్చి కారం, బెల్లం తరుము వేసి బాగా కలపాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర కరివేపాకు, ఎండుమిర్చి, ఇంగువ, పసుపు, వెల్లుల్లి కారం వేసి తాలింపు పెట్టాలి. దీన్ని పచ్చిపులుసులో కలపాలిగానీ పచ్చిపులుసును వేడిచేయకూడదు.

## చేపల పులుసు..

**కావాల్సినవి :** చేపలు-అరకేజీ, చెక్కు తీయకుండా చిన్న ముల్కులుగా కోసిన మామిడికాయ-ఒకటి, చింతపండు రసం-పావుకప్పు, టొమాటో ప్యూరీ-రెండు టేబుల్‌స్పూన్లు, ఎండుకొబ్బరి-టేబుల్‌స్పూన్, ధనియాల పొడి, కారం-రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున, ఉప్పు-తగినంత, పసుపు-టీస్పూన్, చిన్నగా తరిగిన ఉల్లిపాయలు-రెండు. నిలువుగా చీల్చిన పచ్చిమిర్చి- మూడు, అల్లంవెల్లుల్లి పేస్టు -టేబుల్‌స్పూన్, మెంతిపొడి - టీస్పూన్.



**తయారీ :** చేప ముక్కల్ని కాస్త ఉప్పువేసి శుభ్రంగా కడుక్కోవాలి. కడాయిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. దీంట్లో టొమాటో, మామిడికాయ ముక్కలు, అల్లంవెల్లుల్లి పేస్టు, పసుపు, కారం, ఉప్పు, ధనియాలపొడి వేయాలి. తర్వాత చేప ముక్కలను జాగ్రత్తగా వేసిచింతపండు రసం, కొంచెం నీళ్లు పోసి పది నిమిషాల పాటు తక్కువ మంట మీద ఉడికించాలి. పైన కొత్తిమీర తరుగు వేసి మూత లేకుండా ఉడికించాలి. చివరగా ఎండుకొబ్బరి, మెంతి పొడి వేసి దించేయాలి. మూత లేకుండా ఉడికించడం వల్ల కూరకు నీచు వాసన ఉండదు.

## మామిడి బోటీ

**కావాల్సినవి :** రెండుమూడుసార్లు శుభ్రంగా కడిగిన బోటీ-అరకేజీ, మామిడికాయ-ఒకటి, పచ్చిమిర్చి-మూడు (నిలువుగా చీల్చాలి), ఉల్లిపాయలు-రెండు (చిన్నముక్కలు), అల్లంవెల్లుల్లి పేస్టు, కారం-రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున, ఉప్పు-రుచికి సరిపడా, గరం మసాలాపొడి-టీస్పూన్, ధనియాల పొడి-రెండు టీస్పూన్లు, పసుపు-టీస్పూన్, కరివేపాకు-రెమ్మ, కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ:** బోటీలో గ్లాసు నీళ్ల పోసుకుని ఐదు నిమిషాలపాటు ఉడికించుకున్నాక నీళ్లు లేకుండా వేరే పాత్రలోకి తీసుకోవాలి. కడాయిలో నూఐనె వేడిచేసి పచ్చిమర్చి, ఉల్లిపాయ ముక్కలు, పసుపు చివరగా అల్లంవెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయేంత వరకు వేయించాలి. తర్వాత ఉడకబెట్టిన బోటీని కలపాలి. ఇప్పుడు కారం, ధనియాలు, జీలకర్ర గరంమసాలా పొడి, ఉప్పు వేసి ఐదు నిమిషాలపాటు మగ్గించాలి. గ్లాసున్నర నీళ్ల పోసి మెత్తగా ఉడికించాలి. పూర్తిగా మగ్గాక మామిడికాయ ముక్కలు వేసి మూతపెట్టాలి. చివరగా కొత్తిమీర తరుగు,కరివేపాకు వేసి మరో ఐదు నిమిషాలపాటు మంటమీదే ఉడనివ్వండి. వేడివేడి అన్నంలోకి ఈ కూర చాలా బాగుంటుంది. ❑



# విజయ్ అంటోనీ 'బిచ్చగాడు-2' ట్రైలర్



2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంతోనీ.. ఈ మూవీతో తెలుగులో తిరుగు లేని మార్కెట్ క్రియేట్ అయ్యింది.. ఈచిత్రానికి సీక్వెల్ ప్రకటించినపుడు తమిళ్‌తోపాటు తెలుగులోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ మధ్య విడుదలైన పాటలు ఈ హైప్‌ను మరింత పెంచాయి.. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కన్పిస్తోంది. కంప్లీట్ కమర్షియల్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా కన్పిస్తూనే ఉంది.. ముఖ్యంగా విజయ్ అంటోనీ యాక్షన్ ఎపిసోడ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక ట్రైలర్‌ను గమనిస్తే భారతదేశంలోని 7వ అత్యంత సంపన్నుడైన విజయ్ గురుమూర్తిగా విజయ్ అంటోనీ కన్పిస్తున్నారు.. అందుకు సంబంధజంచిన ఎస్టాబ్లిష్‌మెంట్‌షాట్స్ అన్నీఅదిరి పోయాయి.. ఓ రేంజ్‌లోపరిచయమైన విజయ్ తర్వాత విమాన ప్రమాదానికి గురవుతాడు.. అందు కు కాకరణం యాంటీ బికిలీ అంటూ మళ్లీ విజయ్ ఆంటోనీనే పరిచయంచేయటం సినిమాపై అంచనాలను పెంచుతోంది.. విజయ్ గురుమూర్తి మరణానికి సంబంధించిన సన్నివేశాలు. యాంటి బికిలీ ఎంట్రీ కోర్టు డ్రామా ఇవన్నీ భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి.. విజయ్ అంటోనీ సరసన కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మే19న విడుదల చేయబోతున్నట్టు ట్రైలర్‌లోనే అనౌన్స్ చేశారు. అంటే ఈ సమ్మర్‌లో బిచ్చగాడు 2తో ఆడియెన్స్ మరో ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చూడబోతున్నారని చెప్పొచ్చు.

# ఆశిష్ 'సెల్ఫిష్' ఫస్ట్‌సింగిల్



తొలి చిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్న యంగ్ హీరో ఆశిష్ రెడ్డి, నూతన దర్శకుడు కాశీవిశాల్ దర్శకత్వంలోసుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియే షన్స్ నిర్మిస్తున్నచిత్రం సెల్ఫిష్..తో వస్తున్నారు.. ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో తన నిర్లక్ష్య వైఖరిని చూపించటం గమనించ వచ్చు.. మిక్కీ జె.మేయర్ స్వరపరిచిన దిల్ ఖుష్ పాటను మే 1న ఆశిష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేస్తున్నా రు.. పోస్టర్‌లో ప్యాషన్ స్పోర్టింగ్ షేడ్స్ లోకన్పిస్తున్నారు. ఇందులో ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పించనున్నారు. ఆయన జీవితం లోని తీపిని మాత్రమే కోరుకుం టాడు.. ఈచిత్రంలో ఇవానా హీరోయిన్‌గా నటిస్తోంది.. హర్షిత్‌రెడ్డి, అశోక్ బంద్రెడ్డి, సహనిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది..

# జాన్వీ అందాలతో కవ్వింత





అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జన్వీకపూర్ టాలెంట్ తెలియంది కాదు. చేసింది కొన్ని సినిమాలే అయిన స్టార్‌స్టేటస్ అనతికాలంలోనే సొంతం చేసుకుంది.. జాన్వీ కొత్త ఫొటో ఒకటి ఇపుడు ఇన్‌స్టాని షేక్ చేస్తోంది.... అందులో జాన్వీ అచ్చంగా క్లబ్ డ్యాన్సర్ ఆహార్యంలో కన్పిస్తోంది.. ఓసారి ఆ ఫొటోను పరిశీలిస్తే. ఇట్టే తెలుస్తోంది.. అమె అందాలు అన్నీ కొత్త జాన్వీని పరిచయం చేస్తున్నట్టుగా ఉన్నాయనే కామెంట్లు విన్పిస్తున్నాయి.. దీంతో కుర్రాళ్ల కంటికి నిద్ర పట్టటం లేదంటూ కామెంట్లు వస్తున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో కాకపుట్టిస్తున్నాయి.. అమ్మడు ఏ సినిమాలోనైనా క్లబ్ డ్యాన్సర్ పాత్ర పోషిసు ందా... లేక ఫ్యాషన్ ఎంపికలో భాగంగా ఇలాంటి దుస్తుల్లో దూరిపోయిందా? అంటూ కామెంట్లు పెడుతున్నారు.. కెరీర్ విషయానికనొస్తే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే..







# 'ఆదిపురుష్' నుంచి సీతగా కృతిసనన్

భారత ఇతిహాసాల్లోనే అత్యంత గౌరవించదగిన మహిళా సాధ్వి సీత.. ప్రస్తుతం ఆదిపురుష్‌తో ప్రభాస్ కృతిసనన్ జంటగా రామాయణ గాధను తెరకెకి ్కంచారు ఔం రౌత్,,సీతా నవమి సందర్భంగా అంకితభావం, నిస్వార్ధత, శౌర్యం స్వచ్ఛతకు ప్రతిరూపం జానకి కృతిసనన్ నటించిన జానకి మంత్ర ముగ్ధమైన రూపంతో ఉన్న మోషన్ పోస్టర్‌తోపాటు రామ్ సియా రామ్ ఆడియో టీజర్‌ను విడుదలచేశారు.. జానకి పాత్రలో కృతిసనన్ స్వచ్ఛత, దైవత్వం మరియు ధైర్యాన్ని రాఘవ్ భార్యగా సూచిస్తుంది.. రాం సియా రామ్ ట్యూన్ జానకికి రాఘవ పట్ల ఉన్న అచంచలమైన భక్తిని తెలియజేసేలా ఉంది.. ఈపాట ప్రేక్షకులను ఆధ్యాత్మికత, భక్తి ప్రపంచానికి తీసుకెళ్తుంది.. ఈ గీతాన్ని సచేత్ పరంపర స్వరపరిచారు.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్‌ను టిసిరీస్ భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్ నాయర్‌తో పాటు యువి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు. ఈఏడాది జూన 16న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్,ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. 00టమే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ఉగ్రం విశేషాలను దర్శకుడు విజయ్ కనకమేడల మీడియాకు వివరించారు.**

**ఉగ్రం ఎలా మొదలైంది?**

నాంది మొదటి షెడ్యూల్ అయిన తర్వాత లాక్‌డౌన్ వచ్చింది. 6 నెలలుఖాళీగా కూర్చున్న సమయంలో ఉగ్రం కథ చేసుకున్నాను.. ఈ కథ నరేష్‌గారికి అయితే బాగుంటుందని అన్పించింది.. ఆయన ఎమోషన్స్ చేశారు. కానీ పూర్తి రౌద్ర రసంతోచేయలేదు.. ఇది ఆయనకు కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయనకి కథ చెబితే నచ్చింది.. తర్వాత కథపై ఆరు నెలలు పరిశోధన చేశాం.. నరేష్‌గారి ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం తర్వాత ఉగ్రం మొదలు పెట్టటం జరిగింది

## 'ఉగ్రం' హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్



**మిస్సింగ్ సబ్జెక్టుపై కథ చేయటానికి కారణం?**

నాంది సమయంలోనే దీనిపై ఆలోచన ఉంది.. నిత్యం మిస్సింగ్ వార్తలు కన్పిస్తూనే ఉన్నాయి.. తెలంగాణ హైకోర్టు కూడ మిస్ అవుతునన వారు ఏమవుతున్నారో నివేఇక ఇవ్వమని పోలీసు శాఖను కోరినట్టు ఒక ఆర్టికల్ చదివాను. ఈ అంశంపై తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల్లోబాధ ఎలా ఉంటుందనే దానిపై కథచేస్తే బాగుంటుందని అన్పించింది.

**నాంది సినిమానే నరేష్ ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది.. ఇపుడు ఉగ్రంలో కూడ పూర్తిమాస్‌ఎలిమెంట్స్‌తో చేయాలనే నమ్మకం ఎలా వచ్చింది?**

ఇందులో నాది కంటే ఎక్కువ ఎమోషన్స్, మాస్, ఇంటెన్స్ ఉంటుంది.. ఒక పోలీసు అధికారి పాత్ర తీసుకున్నాం కాబట్టియాక్షన్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. ఉగ్రం మాంచి యాక్షన్ థ్రిల్లర్.. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ ఉంటాయి...

**మిర్నా మీనన్‌ని హీరోయిన్‌గా ఎంపిక చేయటానికి కారణం?**

ఇందులో హీరోయిన్ కాలేజీ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో కన్పించాలి.. మిర్నా చేసిన గతసినిమాలు చూశాను. ఆడిషన్‌కి పిలిచి సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాన్ని ఇచ్చి నటించమన్నాం.తను చాలా చక్కగా చేసింది.. ఆ పాత్రకు సరైన ఎంపిక అని భావించి ఆమెను సెలక్ట్ చేశాం..

**ఈచిత్రం కోసం నరేష్ ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?**

కథ చెప్పినపుడే అందులో సీరియస్ నెస్ ఆయనికి అర్ధమైపోయింది.. ఆయన గెటప్, బాడీ లాంగ్వేజ్ ఎలా ఉండాలో క్లారిటీ వచ్చింది.. దీనికి సిక్స్ ప్యాక్ బాడీ పెంచాల్సి అవసరం లేదు.. అయితే స్టిఫ్‌గా ఉండటానికి కొన్ని వర ్కవుట్లు చేయటం, కాన్ఫిడెంట్‌గా మాట్లాడటం.. ఇవన్నీ షూటింఫ్‌కి ముందే చర్చించుకున్నాం.. ఇక యానక్షన్ సీన్స్ విషయానికొస్తే ముందే రిహార్సల్స్ చేశాం... యాక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.

**ఉగ్రంలో సోషల్ ఎలిమెంట్స్ ప్రస్తావన ఉంటుందా?**

సినిమాలో కొంత సోషల్ ఎలిమెంట్స్ గురించి చెప్పటం నాకు ఇష్టం... అయితే ఇది కూడ కమర్షియల్‌గానే ఉంటుంది

**పోలీసు కథలపై మీకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందా?**

నాంది పోలీసు కథ కాదండి.. అందులో ఒక పాత్రగానే ఉంటుంది. సామాజిక అంశాలు తీసుకోవటం వలన పోలీసులు, లాయర్లు, రాజకీయ నేతలు భాగమవ్వటం వలన ఆ పాత్రలు వస్తుంటాయి.. కానీ ప్రత్యేకంగా ఏమీ కాదు.

**షైన్‌స్క్రీన్స్ ప్రొడక్షన్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిర్మాతల గురించి ఎంత చెప్పినా తక్కువే.. బడ్జెట్ విషయంలో ఎక్కడారాజీపడకుండా క్వాలిటీ కోసం చాలా సపోర్ట్ చేశారు.. బాగా ఖర్చుపెట్టారు. బాగా ప్రమోట్ చేస్తున్నారు.

**కొత్త కథలపై పనిచేస్తున్నారా?**

నాగచైతన్యగారి కోసం ఓ కథ అనుకుంటున్నాం.. చాలా మంచి సోషల్ డ్రామా.. ఇంకొన్ని కథలు ఉన్నాయి.

# నాని మూవీ సెట్‌లో బ్యూటీ జాయిన్



నాచురల్ స్టార్ నాని ల్యాండ్ మార్క్ 30వ చిత్రం షూటింగ్ నూతన దర్శకుడు శౌర్యున్ దర్శకత్వంలో శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం గోవాలో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో కథానాయిక... తాజాగా శ్రుతిహాసన్ ఈ చిత్రంలో ఓ కీలకపాత్రలో నటిస్తు న్నారని మేకర్స్ ప్రకటించారు.. ఈ ఏడాది ఆరంభంలో బ్లాక్ బస్టర్ వీర సింహారెడ్డితో అలరించిన శ్రుతిహాసన్ ఇవాళ గోవాలో షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. ఈ లెంగ్తీషెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా కోటి పరుచూరి సిఒఒగా వ్యవహ రిస్తున్నారు..

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్‌ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీమంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచింది.. మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో కథానాయిక మాళవిక నాయర్ మీడియాతో మాట్లాడింది..**



**అన్నీ మంచి శకునములే..లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు నేనుచేసిన పాత్రలు కొంచెం సున్నితత్వంలోనే ఉంటాయి. కానీ అన్నీ మంచి శకునములే లో మాత్రం కొంచెం భిన్నంగా ఉంటుంది. నా పాత్ర చాలా ఆర్గనైజ్‌గా ఉంటుంది. ధైర్యం, కోసం స్పష్టంగా ప్రదర్శించే పాత్ర.. అన్నీ తన చేతిలో ఉండాలనుకునే పాత్రలో కన్పిస్తా.

**ఇందులోమీ పాత్ర నిజజీవితంలో ఎవరికైనా సిమిలర్‌గా ఉంటుందా?**

ఎవడే సుబ్రహ్మణ్యంలో నా ఆనంది పాత్ర ప్రియాంకా గారికి దగ్గరగా ఉంటుంది.. తను హిప్పీ ఫ్రీ ఫ్లోయింగ్ , స్వప్నగారు మాత్రం చాలా ఆర్గనైజడ్ లీడర్.. ఇందులో పాత్ర స్వప్నగారికి దగ్గరగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్ అనుభవాలు చెప్పండి?**

కూనూర్ హిల్ స్టేషన్‌లో చాలా భాగం షూట్ చేశాం... దాదాపు నెల రోజులు అక్కడే ఉన్నాం.. రాజేంద్రప్రసాద్‌గారు, గౌతమిగారు., నరేష్‌గాఉ, వాసుకి ఇలా చాలా మంది అనుభవజ్ఞులైన నటులతో కలిసి నటించటం వారితో సమయం గడపటంచాలా మంచిఅనుభూతి... సినిమా గురించే కాకుండా చాలా అంశాలు గురించి మాట్లాడుకునేవాళ్లం..

**ఫారిన్‌లొకేషన్స్‌లో షూట్ చేశారు. మీ లుక్‌కూడ హాలీవుడ్ హీరోయిన్‌లా ఉంది.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకుంటారు?**

థాంక్స్.. మా పేరెంట్స్ చాలా గర్వపడతారు.. (నవ్వుతూ).. లుక్ పరంగా నేను పెద్దగా ఏమీచేయను.. డైట్ చూసుకుంటాను.. ఈ లుక్‌కి కారణం జెనిటిక్స్ అని నమ్ముతాను.. నిజాయితీగా ఉండటానికి ప్రయత్నిస్తాను.

**నటిగా మీ గోల్స్ ఏంటి?**

ఒక యాక్షన్ సినిమాచేయాలనిఉంది. అది నాకు చాలా ఇష్టం.

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

డెవిల్ సినిమాలో ఆసక్తికరమైన పాత్ర చేస్తున్నాను.

# స్టీల్ ప్లాంట్ పోరాటం..'ఉక్కు సత్యాగ్రహం'

గతంలో సర్దార్ చిన్నపరెడ్డి, అయ్యప్ప దీక్ష, ప్రత్యూష, ప్రశ్నిస్తా వంటి హిట్ చిత్రాలతోపాటు 52 చిత్రాలునిర్మించిన సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఉక్కు సత్యాగ్రహం.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతోంది.. ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్ మెంట్ సంస్థ నిర్మిస్తోంది... ఇటీవల చివరి షెడ్యూల్ పూర్తయింది.. విశాఖలో ఆర్‌కే బీచ్, అరిలోవా





, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియోస్‌ల్లో తాజా షెడ్యూల్‌ను పూర్తిచేశారు.. ప్రజా గాయకుడు గద్దర్ కీలకపాత్ర పోషించారు. ఈచిత్రంతో పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. ప్రసన్నకుమార్, వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమా గురించిహీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడారు.. స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల నేపథ్యంతో ఈచిత్రం ఉంటుందన్నారు.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ జెఎసి చైర్మన్ అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కెఎస్ఎన్‌రావుతోపాటు యూనియన్ లీడర్లు , ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈచిత్రంలో నటించారు. రియాలిటీకి దగ్గరగా ఉంటుందన్నారు. అతి త్వరలో ఆర్కే బీచ్‌లో ప్రీరిలీజ్ వేడుక జరుగుతుందన్నారు.



## ప్రధాని నరేంద్రమోడీకి జనసేనాని అభినందన

### "మన్ కీ బాత్" 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు అత్యంత చేరువైన ప్రధాని నరేంద్రమోడీ రేడియో ద్వారా నిర్వహిస్తున్న "మన్‌కీ బాత్" కార్యక్రమం ఈనెల 30 ఆదివారంతో 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటుంది.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్వీటరు ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో "సేవా పరమో ధర్మ" అన్న మాటలు మనసును హత్తుకునే విధంగా ఉంటాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.2014 అక్టోబరు3న ప్రారంభమైన ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం అభినందనీయమన్నారు. ప్రధానితో పాటు కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు.మన్ కీ బాత్ కార్యక్రమం ఇలాగే కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 100 కోట్ల మంది ఈ కార్యక్రమం విన్నారన్నారు. వారందరిలో ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమం మరింత విజయవంతం కావాలన్నారు.

## అవినాష్ అరెస్టుకు అడ్డంకులు తొలగాయి

### పులివెందుల అసెంబ్లీస్థానం టిడిపిదే: ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టుకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని టిడిపి ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసులో సిబిఐ చట్ట ప్రకారం తనపని తానుచేసుకెళుతుందన్నారు. సిఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలోనూ ఎమ్మెల్సీ ఓట్లు టిడిపికే వచ్చాయన్నారు.టిడిపి తదుపరి టార్గెట్ పులివెందుల అసెంబ్లీసీటును కైవశం చేసుకోవడమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్సీ విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

### తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి: ఎస్పీ అన్బురాజన్




**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా, నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు.

## ఫైబర్‌బోట్ల తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### రూ.12 లక్షల వరకు ఆస్తినష్టం

**యానం, (తాళ్లరేవు), ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు బైపాస్ రహదారి సుబ్బరాయుని దిమ్మ సమీపంలోని జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ యూనిట్లో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. గుత్తుల శ్రీనివాస్‌కు చెందిన ఈ తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. మెటీరియల్తో పాటు సుమారు 42కి పైగా చెరువులకు ఉపయోగించే ఫైబర్ బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించి అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక వాహనాలకు సమాచారం అందించారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. కాకినాడ జగన్నాథపురం నుంచి ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఫైబర్ యూనిట్ పై నుంచి హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండటం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు.

# శ్రీకాళహస్తిలో జగనన్న పాలనకు తిరుగులేదు

## ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువనాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి తిరుగులేదని అలాగే ముఖ్యమంత్రి జగనన్న పాలనకు ఎదురులేదని ప్రజలు ప్రభుత్వ పక్షాన ఉన్నారని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శనివారం ఇక్కడ పది రోజుల పాటు పార్టీ ఆదేశాల మేరకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాలు ముగింపు సందర్భంగా సంబరాలుమిన్నుముట్టాయి. ఉదయం నుంచి పట్టణంలో పార్టీజెండాలు రెపరెప లాడాయి. వైకాపా కార్యకర్తల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. పది రోజుల పాటు నిర్ణీత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రచారంనిర్వహించారు.జగనన్న పాలనలో అభి వృద్ధికార్యక్రమాలకు సంబంధించిన స్టిక్కర్లను అంటించే కార్యక్రమాలు చేపట్టారు.

**వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు: ర్యాలి:**

శ్రీకాళహస్తిలోని కూడలి ప్రాంతంలో వైయస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలతో అభిషేకించారు. తరువాత పూల మాలలతో ముస్తాబు చేసారు.ఈ కార్యక్రమాలు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శాసనసభ్యుని చొరవతో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రెండేళ్ల పాటు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఆకర్షణీయంగా నిర్వహించామన్నారు. అంతేకాక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక నియోజకవర్గంలో జగనన్నచొరవతో ఆర్థికాభివృద్ధిలోభాగంగా ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. నాడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ప్రజారంజకంగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించారని నేడు ఎపిని శ్రీకృష్ణదేవరాయల్లా జగనన్న పరిపాలిస్తున్నారని వివరించారు.

**మోటార్‌సైకిల్ ర్యాలి:**

శనివారం వైకాపాసారధ్యంలో భారీఎత్తున వైఎస్సార్సీ ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు మోటార్‌సైకిల్ ర్యాలిని నిర్వహించారు. వైయస్ఆర్ సర్కిల్ నుంచి సినిమావీధి, నగరి వీధి,బజారు వీధి,తేరువీధి,రామసేత వంతెనల మీదుగా పార్టీకార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ కార్యలయంలో సంబరాలు జరుపుకున్నారు.

# అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

## శివయ్య దర్శనానికి నిరీక్షణ, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు.రాహుకేతు దోషనివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది.శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహు కేతుదోష నివారణపూజలు జరిగినట్లు వివరించారు.

**శివానంధైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానంధైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూ లైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వ రునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

# కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా

## ప్రకాశం జిల్లాలో రాజకీయ ప్రకంపనలు



**ఒంగోలు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమీప బంధువు, మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బాలినేని రాజీనామా వ్యవహారం పెద్ద సంచలనం అయ్యింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో బాలినేని రాజీనామా వ్యవహారం అన్ని వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధానంగా ప్రకాశం, బాపట్ల,నెల్లూరు జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పదవి నుండి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమించడంతో, అదే విధంగా మంత్రి వర్గ విస్తరణలో బాలినేనికి మంత్రి పదవి దక్కకపోవడం, ఇటీవల సిఎం జగన్ మార్కాపురం వచ్చిన సందర్భంగా ప్రొటోకాల్ లేదని అవమానించడంతో బాలినేని కలతతో రాజీనామా చేశారా అనే చర్చ ఆయన అనుచరుల నుండివినిపిస్తుంది. ప్రధానంగా జిల్లా పార్టీ పరంగా బాలినేని శాసించారు. కాని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల నుండి వేరే జిల్లాల కోఆర్డినేటర్‌గా నియమించడంతో జిల్లాలో పార్టీపరంగా ప్రాధాన్యత కోల్పోయారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

తన జిల్లా కాదని వేరే జిల్లాలకు కోఆర్డి నేటర్‌గా నియమించడం బాలినేనికి జరిగిన అవమా నమే అన్న చర్చ పార్టీ శ్రేణుల నుండి వినిపిస్తుంది. 2019 సంవత్సరంలో జిల్లా నుండి బాలినేని శ్రీనివాసరెడ్డికి, వైపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌కు సిఎం మంత్రిపదవులు కట్టబెట్టారు. అయితే విస్తరణలో బాలినేనిని తప్పించి ఆదిమూలపు సురేష్‌కు తిరిగి మంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ సమయంలో కూడా తీవ్ర అసంతృప్తిని బాలినేని వ్యక్తంచేశారు.

అదే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం వచ్చిన సందర్భంగా బాలినేనికి అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంతో రాజకీయంగా పెనుదుమారం రేపింది. ప్రొటోకాల్ విషయాన్ని అవమానకరంగా భావించిన బాలినేని మార్కాపురం నుండి ఒంగోలుకు వస్తున్న సమయంలో స్వరంగా ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని బాలినేనిని సభకు రప్పించడం జరిగింది. దీంతో బాలినేని అలకపాన్పు వీడారన్న సమయంలో తిరిగి పార్టీ పదవికి రాజీనామాచేస్తూ బాంబుపేల్చారు. ఇదిలా ఉండగా రానున్న ఎన్నికల్లో తన కుమారుడు ప్రణీత్‌రెడ్డిని పోటీ చేయించాలన్నా ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి గత సంవత్సరం నుండి నియోజకరవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూవచ్చారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకం కావడంతో కుమారుడి స్థానంలో మీరే పోటీ చేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి రాజకీయాలకు కొంత దూరంగా ఉండటం జరుగుతుంది. ఇలా ఉండగా బాలినేని వియ్యంకుడు భాస్కరరెడ్డితోపాటు బాలినేనిపై కూడా ఆరోపణలు రావడంతో తీవ్రంగా స్పందిస్తూ తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదంటూ ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం ఇవ్వడం జరిగింది. సౌమ్యుడిగా అందరిని కలుపుకుని పోయే స్వభావం ఉన్న బాలినేని ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆయన అనుచరుల్లోనూ, పార్టీపెద్దలల్లో చర్చసాగుతుంది.

# జనసేన సానుభూతిపరులపై దాడులు సరికాదు

## పార్టీ పొలిటికల్ అఫైర్స్‌కమిటీ ఛైర్మన్ మనోహర్



దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం పరామర్శిస్తున్న నాదెండ్ల మనోహర్

**విజయనగరం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):** పబ్లిసిటీ పిచ్చితో.. సమాజంలో చీలిక తెచ్చే విధంగా వైఎస్సార్సీ శ్రేణులను రెచ్చగొట్టి గ్రామాలలో కొట్టుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. వైఎస్సార్సీ స్టిక్కర్లను తమ ఇళ్లకు అంటించొద్దన్న తమ పార్టీ సానుభూతిపరులపై ముఖ్యమంత్రి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం విజయ నగరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామంలో గత శనివారం గడపగడపకు కార్యక్రమం కోసం వచ్చిన వాలంటీర్లు, వైఎస్సార్సీ ఎంపీపీ, ఇతర నాయకులు తమ పార్టీ సానుభూతిపరులపై దాడులు చేశారని ఆరోపించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి 40 మంది రౌడీలను తీసుకువచ్చి బ్యాట్లు, కర్రలతో దాడులు చేయించారని మనోహర్ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాల కోసం వైఎస్సార్సీ నాయకులు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వైఎస్సార్సీ స్టిక్కర్లను అంటించొద్దన్నందుకు జనసేన శ్రేణులపై దాడి చేశారన్నారు. ఈ దాడిలో 12 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వాళ్లంతా జనసేన పార్టీ సానుభూతి పరులేనన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి జనసేన పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై ఒక విధంగా, దాడికి గురైనవారిపై మరోకవిధంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ మొత్తం ఘటనపై జిల్లా ఎస్పీకి మరోకసారి ఫిర్యాదు చేస్తామన్నారు. దెబ్బలు తిన్నవారంతా వైఎస్సార్సీ కార్యకర్తలని మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, తన సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు.

బాధితులకు సరైన న్యాయం జరగకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ పై అభిమానం ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పచ్చబొట్లు వేయించుకోవాలని, అంతేకానీ పథకాలు ఆపేస్తామని బెదిరించడం, కాదన్న వారిపై దాడి చేయడం సరికాదన్నారు. జనసేన పార్టీతో సహా ప్రతిపక్షాలంటే జగన్‌కు భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడటం, భయపెట్టడం సరికాదన్నారు. దాడిలో గాయపడిన యువకులపై కేసులు పెట్టడం మంచిపద్దతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జిల్లా నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతతో భక్తులకు సేవలందించాలి

## ఆలయంలో వెండివాకిలిదాటాక సాఫీగా దర్శనానికి వెళ్లేలా చూడాలి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు బాధ్యతాయుతంగా భక్తులకు సకల సేవలందించాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి కోరారు. మే 1వతేదీ నుంచి జులై 15వరకు ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు సంబంధితశాఖకు నివేదిక అందజేయాలన్నారు. భక్తులరద్దీ పెరిగితే ఆలయంలోపల మహాద్వారం దాటాక భక్తులు వెండివాకిలినుంచి బంగారు వాకిల్లోకి చేరుకునేవరకు సాఫీగా క్యూలైన్ కదిలేలా చూడాలని ,ఇక్కడ ఇబ్బందులు లేకుండా మరింత సౌకర్యవంతంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ సిద్దం చేయాలని విశ్రాంత సిఇ రామచంద్రారెడ్డి, విశ్రాంత ఆలయ డిప్యూటీ ఇఒ ప్రభాకర్‌రెడ్డిని కోరారు. వేసవి సెలవులు ఆదివారం నుండి మొదలవుతున్న నేపథ్యంలో వెంకన్న దర్శనానికి తిరుమలకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున అన్ని విభాగాల అధికారులతో ఇఒ ధర్మారెడ్డి శనివారం మధ్యాహ్నం అన్నమయ్య భవనంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికుల అవసరాలకు తీర్చడానికి సంబంధిత అధికారులు 24గంటలూ తిరుమలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జులై 15వరకు డిప్యూటేషన్‌పై వచ్చే సంబంధిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి విధులు కేటాయించిన ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ, సమస్యలు ఉత్పన్నం అయితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# వర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి పెరగాలి

## హైదరాబాద్ యూనివర్సిటీ విసి ఆచార్య బిజె రావు

## ఘనంగా జరిగిన ఎపి ఎస్ఆర్ఎం రీసెర్చ్ డే



శనివారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రీసెర్చ్ డే కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

**మంగళగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లోనూ శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి అతివేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బిజె రావు సూచించారు.ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనా తత్వం పెరగాలని, అప్పుడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. శనివారం ఉదయం ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 16వ రీసెర్చ్ డే కార్యక్రమం జరిగింది.ఈ సంద ర్భంగా జరిగిన సదస్సులో ఆచార్య బిజే రావు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు.దేశం కోసం శాస్త్ర సాంకేతిక పరంగా ఏదైనా చేయాలన్న తపన విద్యార్థుల్లో పెరిగితే, ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతమవుతాయంటూ,ఆ దిశగా బోధకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచించాలని సూచించారు.

సీఎస్ఐఆర్-నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వ విద్యాలయాల బ్రాండును నిర్మించేది విద్యార్థులే నన్నారు. ఏదేని విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని దాని పాత విద్యా ర్థులే ప్రతిబింబిస్తుంటారన్నారు. బోధన, పరిశోధ నల్లో ఎపి ఎస్ఆర్ఎం ముందుండటం సంతోషకర మన్నారు.

వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొ న్నారు. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ, గడచిన మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హైడ్రోజన్ మిషన్, డీప్ ఓషన్ మిషన్,సూపర్ కంప్యూటింగ్ మిషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రోగ్రాములను ప్రవేశపెట్టిందని,వీటిని జయప్రదం చేయడానికి యూనివర్సిటీలు ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీరు ఆవిష్కరించారు.

**విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్**

ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన 30మంది స్కాలర్లు, విద్యార్థులకు బంగారు పతకాలు,12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్,డీన్లు డాక్టర్ భరద్వాజ్,డాక్టర్ విష్ణుపథ్,డాక్టర్ రంజీత్ థాపా,రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ శిరీష,డాక్టర్ మణికంఠన్‌లు పాల్గొన్నారు.

# ఆర్‌బికె యూనిట్‌గా ఇ-క్రాప్ నమోదు

## విత్తనాలు, ఎరువుల సరఫరా పర్యవేక్షణకు టాస్క్ ఫోర్సు

## ఎఎబి సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స




శనివారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం ఏప్రిల్29 (ప్రభాత వార్త) :** రైతులు సాగుచేస్తున్న భూమిని వర్గీకరించుకొని కోర్ట్ కేసులు ఉన్నవితప్ప మిగిలినవన్నీ ఇ-క్రాప్ నమోదు చేయాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈనామ్ భూముల్లో పండించినా, దేవాదాయ, డిఫారం భూముల్లో పండించిన పంట ఉంటే ఇ-క్రాప్ నమోదు కావాలని, రైతు పేరుకు ఎదురుగా పండించే భూమి వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏఎబి అధ్యక్షులు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూముల ఇ-క్రాప్ చేయవలసి వస్తే సచివాలయ పరిధిని కాకుండా ఆర్‌బికే పరిధిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఆర్‌బికే పరిధిలో చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులు, విత్తనాలను పోసిషన్ చేసుకోవాలని ఆదేశించారు. సరఫరాలో ఎలాంటి తేడాలు జరగకుండా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడానికి ఒక టాస్క్ ఫోర్సు కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి వద్ద ప్రస్తుతం 450 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని ఇఇ రామచంద్రరావు వివరించారు. ఆంధ్ర, తాటిపూడిలో కూడా 50 శాతం నీటి నిల్వలే ప్రస్తుతం ఉన్నాయని ఇఇలు తెలిపారు. జూన్ మొదటి వారంలో నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. అనంతరం పరిశ్రమ శాఖ వారు ముద్రించిన పట్టుని పెంచుదాం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

# కెకెఆర్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు

## ఏడు వికెట్ల తేడాతో కెకెఆర్‌కు తప్పని ఓటమి




**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 39వ మ్యాచ్ కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే విక్టరీ సాధించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌మూడు వికెట్ల నష్టానికి 17.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. దీనితో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 51పరుగులుచేసాడు. రెండుఫోర్లు ఐదు సిక్సులు కూడా సాధించాడు. కెకెఆర్ బౌలర్లకు శంకర్ చుక్కలుచూపించాడు. శుభమన్‌గిల్ 35 బంతుల్లో 49 పరుగులుచేసి ఎనిమిది ఫోర్లుఊడా బాదాడు. డేవిడ్‌మిల్లర్ 18 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లు ఆయనచేతిలో ఉన్నాయి. హార్థిక్ పాండ్యా 20 బంతుల్లో 26 పరుగులతోరాణించారు. కెకెఆర్ బౌలర్లలో హార్షిత్ రాణా, ర్సెల్, సునీల్ నరైన్‌లు తలో వికెట్‌తీసారు. విజయంతో గుజరాత్ టైటాన్స్ టాప్‌కు దూసుకుపోయింది. 180 పరుగుల లక్ష్యంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు. శుభమన్‌గిల్ క్లాసీ బౌండరీలతో స్కోరు బోరున దపరుగులు పెట్టించాడు. సాహా యాంకర్‌రోల్ ప్లేచేసాడు. ఈ జోడీ జోరుకు రస్సెల్‌బ్రేకులువేసాడు.

పది పరుగులుచేసిన సాహాను ఔట్‌చేసాడు. 41 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింద.ఇ తర్వాత కెప్టెన్ హార్థిక్‌పాండ్యాతోకలిసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను గిల్‌ముందుకునడిపాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. రెండో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్‌రాణా బ్రేకులువేసాడు. 20 బంతుల్లో 26 పరుగులుచేసిన హార్థిక్‌ను ఔట్‌చేసాడు. ఆకాసేపటికే 49 పరుగులుచేసిన గిల్‌కూడా నరైన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

కెకెఆర్ బౌలర్ల వ్యూహాన్ని డేవిడ్ మిల్లర్, విజయ్‌శంకర్‌లు తిప్పికొట్టారు. ఇద్దరు మెరుపులు మెరిపించారు. విజయ్‌శంకర్ స్పిన్నర్ల బౌలింగ్‌లో విరుచుకుపడ్డాడు. క్షణాల్లో మ్యాచ్‌స్వరూపమే మార్చేశాడు. వరుణ చక్రవర్తివేసిన 17వ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది 24 పరుగులు పిండుకున్నాడు.

దీంతో మ్యాచ్ గుజరాత్‌వైపు మళ్లింది. ఈక్రమంలో 24 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. అదేజోరుతో తన జట్టుకు విజయం తెచ్చాడు. అంతకుముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫైలింగ్ టోటల్‌చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటింగ్‌లో రహ్మానుల్లా గుర్జాబ్ 39 బంతుల్లో 81 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఏడు సిక్సర్లుకూడా సాధించాడు. చివరిలో బర్త్‌డే బాయ్ రస్సెల్ 19 బంతుల్లో 34పరుగులుచేసాడు.

కోల్‌కత్తాకు మంచి టోటల్ ఇచ్చాడు. గుజరాత్ బౌలర్లలో షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. జోషువా లిటిల్ నూర్ అహ్మద్ చెరోరెండువికెట్లు తీసారు.



## పంజాబ్ క్రికెటర్లకు ప్రీతి ఆలూపరాఠాలు!

**మొహాలి:** బాలివుడ్ నటి ప్రీతి జింటా ఐపిఎల్‌ఫ్రాంచైజీలోని పంజాబ్‌కింగ్స్‌కు సహయజమాని. ప్రస్తుతం ఐపిఎల్ సీజన్‌లో తన జట్టునుప్రోత్సహించే ఆమె గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని అభిమానులతో పంచుకుంది. 2009 సీజన్‌లో పంజాబ్‌క్రికెటర్లకోసం 120కిపైగా ఆలూ పరాఠాలను చేసినట్లు గుర్తుచేసుకుంది. ప్రీతిని ఒకక్రీడా ఛానెల్ యాంకర్ చేసిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. అబ్బాయిలు ఎంత తింటారనే విషయం మొదటిసారి అప్పుడే నాకు తెలిసింది. మేం దక్షిణాఫ్రికాలో టోర్నీ జరిగినపుడు అక్కంతా వారికి మంచి పరాఠాలు పెడుతున్నట్లు అనిపించలేదు. వెంటనే నేను చెఫ్‌లవద్దకువెళ్లి మీకు పరాఠా ఎలాచేయాలో నేర్పుతా అని చెప్పానన్నారు. అదిచూసిన ఆటగాళ్లు అన్నిరకాల పరాఠాలు చేయడం వచ్చా అని అడిగారని, అప్పుడే తాను మ్యాచ్‌లో మీరు గెలిస్తే ఆలూపరాఠాలుచేసిపెడతానని చెప్పానని, వారు విజయం సాధించారుని, దీనితో మా పంజాబ్‌క్రికెటర్లకోసం 120 పరాఠాలను తయారుచేసానని, ఇక అప్పటినుంచి ఆలూ పరాఠాలుచేయడం ఆపేశానని ప్రీతి జింటా సమాధానం ఇచ్చింది. వెంటనే ఆసమాధానం విన్న పక్కనే ఉన్న హార్భజన్‌సింగ్ స్పందిస్తూ ఇర్ఫాన్‌పఠాన్ ఒక్కడే 20 పరాఠాలు తిన్నాడని చెప్పడంతో అక్కడ అంతా నవ్వులు వెల్లివిరిసాయి.



## రాహుల్ స్కోరుపై నెటిజన్ల సెటైర్లు!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసి సునామి సృష్టించింది. ఐపిఎల్‌లో రెండో అత్యధికస్కోరు నమోదుచేసింద.ఇ కైల్‌మేయర్స్, స్టొయినిస్ అర్ధసెంచరీలకు ఆయుష్ బదౌని 43 పరుగులు, నికోలస్‌పూరన్ 45 పరుగులు తోడయి లక్నోభారీ స్కోరుకు మద్దతిచ్చింది. బదులుగా పంజాబ్‌కింగ్‌స 19.5 ఓవర్లలో 201పరుగులకే పరిమితం అయింది. లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ బ్యాట్‌తోచేసింది. రాహుల్‌వల్లే లక్నో ఇంత భారీ స్కోరుచేసిందని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. ఈమ్యాచ్‌లో రాహుల్ 12 రన్స్‌చేస్తే తొమ్మిది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రాహుల్ త్వరగా ఔట్ కావడంవల్లనే లక్నో భారీ స్కోరు సాధించిందని చెప్పారు. ఆ జట్టు 16 ఓవర్లలోనే 200 పరుగులుచేయడానికి కారణం కూడా ఇదేనని చెప్పారు. అందుకే ఐపిఎల్‌లోనిమిగిలిన జట్లు ఈ అంశం చూసి రాహుల్‌ను త్వరగా ఔట్‌చేయండంటా నెటిజన్లు సెటైర్లువేస్తున్నారు. ఇదే మంచి వ్యూహం అంటున్నారు. రాహుల్ త్వరగా ఔట్ అయితే లక్నో మోస్ట్ డేంజరస్ టీమ్ అంటూ జనాలు సెటైర్లు వేస్తున్నారు. ఈసీజన్‌లో రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్న లక్నో అత్యధిక స్కోరకు 159/8. అదే రాహుల్ 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఉన్న సందర్భాల్లో ఆజట్టుచేసిన అత్యల్ప స్కోరు 193/6. ఈసీజన్‌లో రాహుల్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఎదుర్కొనగా మూడు సందర్భాల్లో జట్టు 200కిపైగా రన్స్‌చేసింది. రాహుల్‌ఫ్యాన్స్ మాత్రం ఆతడిని వెనకేసుకొస్తున్నారు. 193 చేసిన పిచ్‌కాకుండా మిగతావన్నీ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లే. అదే రాహుల్ రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్నది కఠినమైన పిచ్‌లపైనే అని సమర్థిస్తున్నారు.

## సెలక్షన్‌టీమ్ మీటింగ్స్‌లో నేనెప్పుడూ లేను!: రవిశాస్త్రి



**ముంబయి:** బిసిసిఐ సమావేశాల్లో లెక్కకుమించిన సభ్యులు పాల్గొనడం బిసిసిఐ రూల్స్‌కు విరుద్ధమని మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో టీం సెలక్షన్ సమావేశాల్లో చాలామంది పాల్గొనేవారని అంతమంది పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమన్నాడు. తనకు ఈ సమావేశాలపై ఎలాంటి అనుభవం లేదని, నేను జట్టుతో ఉన్న ఏడు సంవత్సరాల్లో ఒక్కసారికూడా సెలక్షన్ మీటింగ్‌కువెళ్లలేదని అన్నాడు. నన్ను ఎవ్వరూ ఆహ్వానించలేదు కూడా అని ఈ లాంగ్‌రన్‌లో జట్టులోని కుర్రాళ్లతోనే చాలాసమయం గడుపుతామని, కాబట్టి సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఓటింగ్ అవకాశం ఇవ్వకపోయినా సెలక్టర్‌దోరణి తెలుసుకోడానికైనా ఈ సమావేశంలో పాల్గొనాలని వివరించాడు. ప్రస్తుతం సెలక్టర్లమీటింగ్‌లో కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ ఇద్దరూ పాల్గొంటున్నట్లు తెలుస్తోందని, సెలక్టర్ల ఆలోచనావిధానం తెలిస్తే జట్టుకు ఏంకావాలోచేసే ఛాన్స్ ఉంటుందని, కానీ తనకు ఎప్పుడూ ఈ మీటింగ్‌లో పాల్గొనే ఛాన్స్‌రాలేదన్నాడు. అసలు ఈ మీటింగ్ ఎలా ప్రారంభం అవుతుందో కూడా తనకు అవగాహన లేదన్నాడు. ఎలా మొదలవుతాయో ఎలా ముగుస్తాయోకూడా తెలియదని, గడచిన మూడునాలుగేళ్లలో చాలామంది పాల్గొన్నారని, రూల్స్‌ప్రకారం ఈ మీటింగ్స్‌లో వాళ్లు పాల్గొనకూడదని, ఇది బిసిసిఐ రాజ్యాంగానికి విరుద్ధమని, కానీ వాళ్లంతా పాల్గొన్నట్లు సమాచారం ఉందని రవిశాస్త్రి అన్నాడు.

## రోహిత్ బర్త్‌డేకు భారీ కటౌట్!



**హైదరాబాద్:** ముంబయి ఇండియన్స్ టీమ్ కెప్టెన్ రోహి త్‌శర్మ 37వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగను న్నాయి. హైదరాబాద్‌లో రోహిత్‌కు ఉన్న కోట్లాది అభిమా నులందరూ కలిసి భారీఎత్తున కటౌట్ ఏర్పాటుచేస్తు న్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 1987 ఏప్రిల్ 30న జన్మించిన రోహిత్‌శర్మ ఆదివారం 36వ బర్త్‌డే జరుపకుంటున్నారు. ఓపక్క ఫ్రాంచైజీ ముంబయి ఇండి యన్స్ ఘనంగ ఏర్పాట్లుచేస్తుంటే ఆతడి ఫ్యాన్స్‌కూడా ఘనమైన ఏర్పాట్లుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ అభిమానులు ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో 60 అడుగుల కటౌట్ ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. సుదర్శన్‌థియేటర్‌ముందు ఈభారీ కటౌట్‌ను ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు. భారత్‌లో ఓక్రికెటర్‌కు ఇంత భారీ కటౌట్ ఏర్పాటుచేయడం ఇదేప్రథమం. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సినిమా హీరోల కటౌట్‌లే దర్శనమిస్తాయి. కానీ రోహిత్‌శర్మ బర్త్‌డే కారణంగా ప్రత్యేకంగా ఆతని కటౌట్‌ను ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. నగరంలో రోహిత్ అంటే చాలామంది పడిచచ్చేవారున్నారు. వారంతా ముంబయి ఇండియన్స్‌ను అందుకే అభిమానిస్తారు. సన్‌రైజర్స్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి అభిమానులు, సన్‌రైజర్స్ అభిమానులతో గొడవలుపడిన విడియోలు కూడా హల్‌చల్‌చేసాయి. అంతపిచ్చిగా అభిమానించే ఫ్యాన్స్ రోహిత్ బర్త్‌డేకు ఈ భారీ కటౌట్ ఏర్పాటుచేసి తమ అభిమానాన్ని చాటుకోవాలని భావిస్తున్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.